RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 9 జనవరి 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:185

# గాంధీ భవన్ లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం

## హాజరయిన సీఎం రేవంత్ రెడ్డి







**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్తృత స్థాయి సమావేశం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, అజారుద్దీన్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, ఏఐసీసీ నాయకులు ప్రవీణ్ చక్రవర్తి, ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్ తదితరులు, హాజరయ్యారు.

ఈ సమావేశంలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా మంత్రులకు.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆత్మీయ పలకరింపు.



వార్తా 2 లో



# ఓటు ప్రక్షాళన వెనుక పెద్ద కుట్ర ఉంది

## సీఎం రేవంత్ రెడ్డి




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** గాంధీ భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన దేశంలో లో 80 శాతం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో సభ్యులు..చట్ట సభల్లో బలం ఉందని మోదీ ప్రభుత్వం పేదల ను ఇబ్బంది పెడుతోంది..వెట్టి చాకిరి ని నిర్మూలించి,దేశానికి స్వాతంత్రం తెచ్చి,ఓటు హక్కు ఇచ్చింది మహాత్మా గాంధీ,అంబేద్కర్..రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ గత ఎన్నికల సమయంలో కుట్ర చేసింది.. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నం చేసింది..రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే దేశ వ్యాప్తం గా తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు..అదానీ, అంబానీ కి దేశాన్ని అప్పగించే కుట్ర అమలు కాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది..ఓటు ప్రళన పేరు సర్ అనే కార్యక్రమాన్ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చింది.. సర్ పేరుతో పేదలు, మైనార్టీల ఓటు హక్కు ను తొలగించే ప్రయత్నం జరుగుతోంది.. పేదలకు ఓటు పోతే రేషన్ కార్డు, ఆధార్ కార్డు తో పాటు సంక్షేమ కార్యక్రమాలు అందకుండా పోతాయి.. దేశంలో ఉండాలా లేదా అన్నది బీజేపీ చేతిలో ఉండేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి..ఓటు ప్రళన వెనుక పెద్ద కుట్ర ఉంది.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తో పేదల ఆత్మగౌరవం పెరిగింది.. ఉపాధి హామీ పథకం ప్రారంభానికి, అమలుకు తెలుగు రాష్ట్రాలే వేదికగా మారాయి.. అంబానీ, అదానీకి తక్కువ వేతనాలకు కూలీలను పంపించడానికే ఉపాధి హామీ పథకంలో మార్పులు చేస్తున్నారు.. దీని వెనుక ప్రధాని మోదీ, కార్పొరేట్ కంపెనీల కుట్ర ఉంది..గతంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలు ప్రధాని మోదీ తీసుకువచ్చారు.. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఆ నాడు రాహుల్ గాంధీ కొట్లాడారు.. దేశ రైతులకు మోదీ క్షమాపణ చెప్పి, నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడం లో రాహుల్ గాంధీ విజయవంతమయ్యారు.. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ పేరులోనే గందరగోళం ఉంది.. దేశంలో వికసిత్ భారత్ ఎక్కడుంది..? మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం చేస్తాం.దేశానికి ఈ విషయంలో మోదీ తో క్షమాపణలు చెప్పిస్తాం.. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో మార్పులను నిరసిస్తూ రాష్ట్ర అసెంబ్లీ ఇప్పటికే ఏకగ్రీవ తీర్మానం చేసింది.. ఈ నెల 20 నుంచి 30 వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలి.. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలి. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా మంత్రులు బాధ్యత తీసుకోవాలి.. ప్రతి మండలానికి ఒక ఇంచార్జీ ని నియమించాలని.. నేను కూడా ఒక మండల బాధ్యత తీసుకుంటా.. ఫిబ్రవరి మూడు నుంచి తొమ్మిది జిల్లాల్లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నాం. ములుగు లో ఏర్పాటు చేసే బహిరంగ సభకు సోనియా, రాహుల్ , ప్రియాంక గాంధీ ని ఆహ్వానిస్తాం.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి రోజు రాష్ట్ర ఎంపీలు నిరసన తెలపాలి.. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66 శాతం సీట్లను గెలుచుకుంది.. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.. కార్యకర్తల కష్టం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాం..ఇప్పుడు కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్య త మా పైన ఉంది.. కార్యకర్తల గెలుపు కోసం గల్లీ గల్లీ కాదు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పార్టీ వల్లనే నేను ముఖ్యమంత్రి అయ్యాను.. కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ఎప్పుడూ అండగా నిలబడింది.. దేశం ఇబ్బందుల్లో ఉంది.. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి.. రాహుల్ గాంధీ ప్రధాని కావడం కోసం తెలంగాణ అండగా ఉంటుంది.. మోదీని ఓడించి రాహుల్ ను ప్రధాని చేయడం కోసం అంతా కష్టపడి పని చేయాలి.

# అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలి

## మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్మాట్లాడుతూ ఏఐసీసీ సూచన మేరకు జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకిస్తూ నిరసనలు ఉద్యమం ఉధృతం సంక్రాంతి తర్వాత 20 నుంచి 30 వ తేదీల్లో అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలి జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా గ్రామ సభలు× MANREGA చట్టం గొప్పతనం వివరిస్తూ ప్రతి నియోజక వర్గానికి 5 వేల చొప్పున కర పత్రాలు ప్రతి కర పత్రం గ్రామ గ్రామనా వాడవాడకు చేరాలి× విదేశాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఉపాధి హామీ పథకం గురించి ఆరా తీశారు.పథకం గురించి వివరాలను తెలుసుకున్నారు జీ రామ్ జీ చట్టం తో పేదల హక్కు కాలరాసి భిందేవి అనేలా కేంద్ర ప్రభుత్వ తీరు డీసీసీ పదవి బాధ్యత గల పదవి జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా నిరసనగా డిసిసిలు గ్రామ సభలు నిర్వహించి తీరాల్సిందే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలు ఉంటాయి

## ప్రజాపాలనలో రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్: గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టిందని ఈ రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి ఒక స్పష్టమైన కొత్త దిశను చూపిస్తూ అభివృద్ధి–సంక్షేమాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ::రైజింగ్ రేవంత్ రెడ్డి, రెండేళ్ల పాలనలో పదేళ్ల ప్రగతి:: పేరుతో స్పీక్ సంస్థ రూపొందించిన సావనీర్‌ను గురువారం నాడు తన నివాసంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డితో కలసి మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ...ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత వేగంగా అభివృద్ధి, మరింత విస్తృతంగా సంక్షేమం అందేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి నిర్ణయంలో ప్రజలే కేంద్రబిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. పదేళ్లుగా నిర్లక్ష్యం, అవినీతి, అహంకార పాలనతో వెనుకబడ్డ తెలంగాణను తిరిగి గాడిలో పెట్టే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను విధానాలుగా మలుస్తూ, మాటలు కాదు – పనులే ప్రామాణికంగా పరిపాలన సాగిస్తున్నామని తెలిపారు. రెండేళ్ల కాలంలోనే రైతులు, పేదలు, మహిళలు, యువత, దళితులు, గిరిజనులు, మైనారిటీలకు న్యాయం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నామని, సంక్షేమ పథకాలను కాగితాలకే పరిమితం చేయకుండా ప్రజలకు అందించామని మంత్రి అన్నారు. రెవెన్యూ శాఖ పరంగా భూ పరిపాలనలో పారదర్శకత తీసుకురావడం, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారాలు చూపడం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఆధునిక సాంకేతికతతో సర్వే ప్రక్రియలను వేగవంతం చేయడం వంటి చర్యలు ప్రజలకు నేరుగా మేలు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, స్పీక్ సంస్థ గౌరవ సలహాదారు అన్నే సత్యనారాయణ, అధ్యక్షుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గాంధీ భవన్ లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం కు హాజరయిన సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు ,శ్రీకాంత్ యాదవ్ తదితరులు

# ప్రజాబలం

9 జనవరి 2026 శుక్రవారం


## భారత్ తప్పటడుగులు వేసిందా

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత నెల రోజుల నుంచి షేక్ హసీనాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో ప్రజలు వీధుల్లోకి వచ్చి పోరాటం మొదలుపెట్టారు.ఈ నిరసనలు ఆగస్టు 5న తీవ్ర హింసాత్మకంగా మారాయి. షేక్ హసీనా తన ప్రాణాలను కాపాడుకోవడానికి భారత్‌కు రావాల్సి వచ్చింది. బంగ్లాదేశ్‌లో నిరంకుశ పాలనను కొనసాగించారని ఆమెపై ఆరోపణలు ఉన్నాయి.బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడిగా పేరున్న హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్‌కు, భారత్‌తో చారిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. షేక్ హసీనా, భారత్ మధ్య సంబంధాలు కూడా అదే విధంగా కొనసాగాయి. అయితే, భారత్ మద్దతుతోనే షేక్ హసీనా అధికారంలో ఉన్నారని బంగ్లాదేశ్‌లోని ప్రతిపక్షాలు, షేక్ హసీనా వ్యతిరేకులు ఆరోపిస్తూ వచ్చారు.గతేడాది ఆగస్టులో షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిన తర్వాత బంగ్లాదేశ్‌లో యాంటీ-ఇండియా సెంటిమెంట్ మరింత పెరిగింది.బంగ్లాదేశ్‌ను భారత్ ఎప్పుడూ షేక్ హసీనా కుటుంబ దృష్టితోనే చూస్తోందని, అంతకు మించి చూసేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదని బంగ్లాదేశ్ మీడియా అంటోంది.ఈ నెల డిసెంబర్ 23న బ్రస్సెల్స్‌కు చెందిన లాభాపేక్ష లేని పరిశోధనా సంస్థ ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్ (ఐసీజీ) భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై 'ఆఫ్టర్ ది "గోల్డెన్ ఎరా": గెటింగ్ బంగ్లాదేశ్-ఇండియా టైస్ బ్యాక్ ఆన్ ట్రాక్ అనే పేరుతో 53 పేజీల రీసర్చ్ రిపోర్టును ప్రచురించింది.గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా షేక్ హసీనా తన పదవిని కోల్పోవడం భారత్‌కు తీవ్ర ఎదురు దెబ్బ అని ఈ నివేదికలో పేర్కొంది.బంగ్లాదేశ్-భారత్ సంబంధాలపై ఐసీజీ తాజాగా విడుదల చేసిన నివేదికలో.. విలియం వ్యాన్ షెండెల్ పుస్తకం 'ఏ హిస్టరీ ఆఫ్ బంగ్లాదేశ్' లోని కోట్‌ను కూడా చేర్చింది.'ఏ హిస్టరీ ఆఫ్ బంగ్లాదేశ్' పుస్తకంలో విలియం వ్యాన్ షెండెల్ రాసిన వివరాల్లో, " బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి భారత్ మద్దతు ఇచ్చినప్పటికీ, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు శత్రుత్వంలా కాకపోయినా, తరచూ ఉద్రిక్తంగానే ఉండేవి. బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడంలో ఒకరి పాత్రను మరొకరు తక్కువ చేసుకునే కథనాలను రెండు దేశాలు ప్రోత్సహించేవి" అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో న్యూదిల్లీ సహకారానికి తగినంత కృతజ్ఞతను బంగ్లాదేశ్ చూపించలేదని భారత్‌లో ఒక దృక్పథం ఉంది. అలాగే, భారత్ కేవలం తన సొంత వ్యూహాత్మక ప్రయోజనాలకు మాత్రమే జోక్యం చేసుకుంటుందని.. స్వతంత్ర బంగ్లాదేశ్‌ను ఒక శాటిలైట్ స్టేట్‌గా (మరోదేశం నియంత్రణలో,అత్యధిక రాజకీయ ప్రాబల్యంతో నడిచే దేశంగా) భావించి, ఏహ్య భావంతో చూస్తుందని ఆ దేశ ప్రజలు విస్తృతంగా భావిస్తున్నారు" అని రాశారు.భారత విదేశాంగ వ్యవహారాల జర్నల్‌లో స్మృతి ఎస్. పట్నాయక్ రాసిన ఆర్టికల్‌ను కూడా ఈ నివేదిక కోట్ చేసింది."షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌కు భారత్ ఇచ్చిన స్థిరమైన మద్దతు ద్వారానే ఎన్నో సంవత్సరాలుగా భారత్, బంగ్లాదేశ్ సంబంధాల మధ్య పునాది బలపడిందని పునరుద్ఘాటించడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ప్రస్తుతం ఈ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. రెండు దేశాల మధ్య పునాది కూడా తీవ్రంగా దెబ్బతిన్నది" అని డైలీ స్టార్ రాసింది.ఈ దెబ్బతిన్న ప్రాంతంలో ఉన్న ఖాళీని పరస్పర అనుమానం పూరిస్తోంది. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా పన్నాగాలు పన్నుతూ, పారిపోయిన వారికి న్యూదిల్లీ సురక్షితమైన ప్రదేశంగా మారిందని ఢాకా భావిస్తోంది. అలాగే, బంగ్లాదేశ్‌లో మెజారిటీ వర్గాల అరాచకం పెరుగుతోందని భారత్ ఆందోళన చెందుతోంది. జియా-ఉర్-రెహమాన్, ఖలీదా జియాలు భారత్ ప్రయోజనాలు దెబ్బతీస్తుండటంతో, భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో షేక్ హసీనాకు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందని దిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలోని సౌత్ ఏషియన్ స్టడీస్ సెంటర్ ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా భావిస్తున్నారు."తూర్పు పాకిస్తాన్ కారణంగా భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలతో దాదాపు సంబంధాలు తెగిపోయాయి. అప్పుడు, బంగ్లాదేశ్ ఏర్పాటు ఒక ఆశను తీసుకొచ్చింది. షేక్ ముజిబుర్ రెహమాన్, షేక్ హసీనా పదవీ కాలాల్లో ఈ ఆశ సజీవంగా మిగిలింది. అయితే, బంగ్లాదేశ్‌లోని జియా-ఉర్-రెహమాన్, హుస్సేన్ మొహమ్మద్ ఇర్షాద్‌లు భారత ప్రయోజనాలను దెబ్బతీశారు. అలాంటి పరిస్థితుల్లో షేక్ హసీనా, అవామీ లీగ్‌ను భారత్ బలపర్చాల్సి వచ్చింది" అని ప్రొఫెసర్ లామా చెప్పారు.1975 ఆగస్టులో బంగ్లాదేశ్ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్‌తో పాటు చాలామంది తన కుటుంబ సభ్యులు సైనిక తిరుగుబాటులో హత్యకు గురయ్యారు. ఈ ఘటన రెండు దేశాలకు టర్నింగ్ పాయింట్ అయింది. ఈ హత్యలు బంగ్లాదేశ్‌లో సైనిక పాలనకు దారితీశాయి. ముఖ్యంగా, 1976 నుంచి 1981 వరకు జియా-ఉర్-రెహమాన్ పాలనలో (ఆ తర్వాత సైన్యంలోని సభ్యులే జియా-ఉర్-రెహమాన్‌ను హత్య చేశారు), ఆ తర్వాత 1982 నుంచి 1990 మధ్య కాలంలో హుస్సేన్ మొహమ్మద్ ఇర్షాద్ పాలనలో బంగ్లాదేశ్ నడిచింది" అని ఐసీజీ తన నివేదికలో పేర్కొంది.ఢాకాలో 15 ఏళ్ల సైనిక పాలన కాలంలో.. భారత్-బంగ్లాదేశ్‌లు ఒకదానికొకటి ప్రధానంగా భద్రతా కోణంలోనే చూసుకునేవి. ఇరు దేశాలు తమ భూభాగాల్లో పనిచేసే తిరుగుబాటు గ్రూప్‌లకు మద్దతు ఇచ్చాయి. బంగ్లాదేశ్ చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లో (చిట్టగాంగ్ హిల్ ట్రాక్ట్స్) శాంతి బాహిని సంస్థకు న్యూదిల్లీ మద్దతు ఇచ్చేది" అని ఐసీజీ రాసింది. ఈశాన్య భారత్‌లో ఆపరేట్ అయ్యే తిరుగుబాటుదారులకు ఆయుధాలను సరఫరా చేస్తూ ఢాకా సాయం చేసింది. బంగ్లాదేశీ గడ్డపై క్యాంపులు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి కూడా ఇచ్చింది. 1980లలో, బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలు భారత్‌లో రాజకీయ సమస్యగా మారాయి. దీనికి స్పందనగా, సరిహద్దుల్లో న్యూదిల్లీ కంచెలు వేసింది. సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేసింది" అని పేర్కొంది.1990-91లో బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలన తిరిగి రావడంతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడొచ్చన్న ఆశలు భారత్‌లో కలిగాయి. కానీ, బంగ్లాదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం బీఎన్‌పీ నేతృత్వంలో ఏర్పడింది.ప్రధానమంత్రి ఖలీదా జియా 1992లో భారత్‌ను సందర్శించడం, రెండు దేశాల మధ్య సరికొత్త వాణిజ్య ఒప్పందంవంటి సానుకూల సంకేతాలు ప్రారంభంలో ఉన్నప్పటికీ, ఆ తర్వాత సంబంధాల మెరుగుదల ఆశలు నీరుగారిపోయాయి.తిరుగుబాటుదారులకు బంగ్లాదేశ్ మద్దతు ఇస్తోందని భారత అధికారులు ఆరోపించారు. నీళ్ల పంపిణీ, సరిహద్దు విభజన వంటి కీలక ద్వైపాక్షిక విషయాల్లో కొంత పురోగతి కనిపించింది.బీఎన్‌పీ ప్రభుత్వానికి జమాత్ ఏ ఇస్లామీ మద్దతు ఇస్తోందని భారత్ ఆరోపించిన తర్వాత ఈ అపనమ్మకం మరింత పెరిగింది.హిందూ జాతీయవాద భారతీయ జనతా పార్టీ ప్రభావం పెరగడం, 1992 డిసెంబర్‌లో బాబ్రీ మసీదు కూల్చడం వంటివి బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక భావనను మరింత పెంచాయి.బాబ్రీ మసీదు కూల్చిన తర్వాత, బంగ్లాదేశ్‌లో హిందూ కమ్యూనిటీకి చెందిన వారిపై దాడులు జరిగాయి. భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య మత ఘర్షణలు జరిగాయి.భారత దేశీయ రాజకీయాల్లో ముస్లింల పట్ల ద్వేష రాజకీయాలు ఉంటే అది బంగ్లాదేశ్‌ను కూడా ప్రభావితం చేస్తుందని, అక్కడ ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని ఆశించలేమని ప్రొఫెసర్ లామా అన్నారు. 16 నెలలుగా భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు స్తంభించిపోయాయి. గత 10 రోజులుగా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

భద్రతా కారణాలతో, భారత్‌లో దిల్లీ సహా నాలుగు ప్రాంతాల్లో వీసా సర్వీసులను ఢాకా నిలిపివేసింది. అలాగే, భారత్ కూడా ఢాకాతో సహా నాలుగు ప్రాంతాల్లో వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.ఢాకా, దిల్లీ మధ్యలో ఇంత అపనమ్మకం, అనుమానాన్ని నేనెప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ నిబంధనలు ప్రకారం, ఇరుదేశాలు దౌత్య కార్యాలయాలకు భద్రత కల్పించాలి. రెండు పొరుగుదేశాలు, ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉన్నందున భారత్ వాస్తవాన్ని అంగీకరించి, బంగ్లాదేశ్‌తో ఉన్న సంబంధాల విషయంలో నమ్మకాన్ని పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉంది.

# సామ్రాజ్యవాదుల కంటే బిజెపి ప్రమాదకరం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్ సామ్రాజ్యవాదుల కంటే బిజెపి ప్రమాదకరం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఈ దేశంలో సామాజిక, ఆర్థిక ,రాజకీయ సంస్కరణలు, గొప్ప మార్పులు తెచ్చాయి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక్క కొత్త చట్టం తీసుకు రాకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన చట్టాలన్నిటిని రద్దు చేసే కార్యక్రమం చేపట్టింది చివరకు దేశ స్వతంత్రాన్ని కూడా రద్దు చేస్తుంది, కొత్త ఉపాధి చట్టం రద్దు కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిద్దాం.. ప్రభుత్వంలోని పెద్దలు అంతా ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటారు

# బీజేపీ పాత్ర తెలంగాణ నీళ్ల విషయంలోఎక్కడా లేదు

## చామల కిరణ్ కుమార్ రెడ్డి



..కేంద్ర ంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కు కౌంటర్ ఇచ్చిన చామల కిరణ్ రెడ్డినీళ్ల విషయంలో పోరాటం చేయడంలో బీజేపీ పాత్ర ఉందని బండి సంజయ్ అంటున్నారురాష్ట్ర విభజనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర బండి సంజయ్ కు తెలియదు. అప్పుడు బండి సంజయ్ కరీంనగర్ లో కార్పోరేటర్ గా ఉన్నారుకాంగ్రెస్ పార్టీ నాగార్జున సాగర్,శ్రీశైలం,సింగూరు,కడెం లాంటి ప్రాజెక్టులతో పాటు కృష్ణా, గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే కట్టారురాష్ట్రంలో సాగు,త్రాగు నీటికి వాడుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల ద్వారానే అని బండి సంజయ్ కు తెలిసినట్లు లేదుతెలంగాణ వచ్చిన 12 ఏళ్ళలో బీజేపీ ప్రేక్షక పాత్ర మాత్రమే పోషించిందిబిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన దోపిడీని బీజేపీ అడ్డుకోలేదుబీజేపీ పాత్ర తెలంగాణ నీళ్ల విషయంలో ఎక్కడా లేదు తెలంగాణలో బీజేపీకి రాజకీయ మనుగడ లేదుబిఆర్ఎస్ పుణ్యంతోనే బీజేపీ 8 లోక్ సభ సీట్లు గెలిచిందికృష్ణా,గోదావరి నదుల్లో పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు,కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని రేవంత్ రెడ్డి ప్రశ్నించారుతుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డ వరకు కాళేశ్వరం ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలం వరకు పాలమూరు రంగారెడ్డి సోర్స్ పాయింట్ ఎందుకు మార్చారని కాంగ్రెస్ పార్టీ మాత్రమే అడిగిందిఇప్పటికైనా తెలంగాణ వాటా కోసం బండి సంజయ్,బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలికృష్ణా నదీ పరివాహక ప్రాంతం తెలంగాణలో 71 శాతం ఉంది.పరివాహక ప్రాంతం ఆధారంగా కృష్ణా నదీ జలాలను తెలంగాణకు కేటాయించాలినదీ జలాలపై మాతో పోరాటానికి బండి సంజయ్ కలిసిరావాలిగోదావరిపై బనకచర్ల ప్రాజెక్టును ఆపింది కాంగ్రెస్ పార్టీ2023 డిసెంబర్ లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2024లోనే సుప్రీంకోర్టులో పిటీషన్ వేశాముఇప్పుడు తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి,బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉన్నారుతెలంగాణలో బీజేపీ ఎందుకు ప్రేక్షక పాత్ర పోషించిందో బండి సంజయ్ కిషన్ రెడ్డిని అడగాలిబిఆర్ఎస్ పదేళ్ళ అవినీతిపై బీజేపీ జేబు సంస్థలు ఐటీ,సిబిఐ,ఈడీ ఏం చేశాయిబీజేపీ జేబు సంస్థలను ఎక్కడెక్కడో వాడారు కేసీఆర్ మీద ఎందుకు వాడలేదుకేసీఆర్ పై బీజేపీ చర్యలు తీసుకుని ఉంటే తెలంగాణ అప్పుల పాలు అయ్యేది కాదు.తెలంగాణకు అన్యాయం జరిగేది కాదుకేసీఆర్ హయాంలో కృష్ణా నదీ జలాలు దోచుకునిపోయాము ఇప్పుడు చంద్రబాబు సీఎంగా ఉంటే రేవంత్ రెడ్డి అడ్డుపడుతున్నారని జగన్ మోహన్ రెడ్డి చెప్పారుతెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణను కాపాడేది కాంగ్రెస్తెలంగాణను అప్పుల ఊబి నుంచి బయటపడేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో జగన్ కామెంట్స్ పై చామల రియాక్షన్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు,ఏపీ ప్రయోజనాలకు అనుకూలంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ బద్నాం చేసి తెలంగాణ సెంటిమెంట్ ను రెచ్చగొట్టాలని చూస్తోందికృష్ణా జలాల విషయంలో,పాలమూరు,రంగారెడ్డి,బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డిని కార్నర్ చేయాలని బిఆర్ఎస్ ప్రయత్నం చేసిందినేడు జగన్ మాటలతో రాయలసీమ వెళ్లి రొయ్యల పులుసు తిన్న కేసీఆర్ దొంగతనం బయటపడిందినేను సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ తో మాట్లాడి కృష్ణా నదీ జలాలను అక్రమంగా తీసుకువెళ్లినట్లు జగన్ చెప్పారుకృష్ణా నదీ జలాలను ఎక్కువ టీఎంసీలు ఏపీకి తరలించడంలో నేను సక్సెస్ అయ్యాను.కానీ చంద్రబాబు ఇప్పుడు ఫెయిల్ అయ్యారని జగన్ చెప్పారురేవంత్ రెడ్డి చెప్పింది విని నీళ్ల విషయంలో చంద్రబాబు నాయుడు వెనుకడుగు వేశారని జగన్ క్లారిటీ ఇచ్చారుఉమ్మడి రాష్ట్రం కంటే కృష్ణా నదిలో ఎక్కువ టీఎంసీల నీళ్లను బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏపీ దోచుకుందని జగన్ అంగీకరించారుకేసీఆర్ ఆశీర్వాదంతో తెలంగాణ రైతులను మోసం చేశానని జగన్ అన్నారుఇప్పుడు రేవంత్ రెడ్డి పట్టుపట్టడంతో చంద్రబాబు వెనకడుగు వేశారని జగన్ అంటున్నారుకేసీఆర్,జగన్ లాలూచీ పడి తెలంగాణ నీళ్లను అక్రమంగా ఏపీకి తరలించారుజగన్ కోసం నాడు కేసీఆర్ దక్షిణ తెలంగాణ రైతులను ఎండబెట్టారుతెలంగాణ నీళ్ల వాటాల విషయంలో రాజీపడమని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను మరోసారి జగన్ గుర్తు చేశారు

# రాష్ట్ర మహిళా మంత్రులకు..

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆత్మీయ పలకరింపు.



ఇంటికి వచ్చిన అతిథులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సాదర ఆహ్వానంఅతిథి మర్యాదలతో, పసుపు కుంకుమలు చీర, తాంబూలాలతో ఆడబిడ్డలకు సంప్రదాయ సత్కారంతన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్ర శేఖర్ రావు గారు ఆత్మీయ ఆహ్వానం పలికారు. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ.. పంచాయతీ రాజ్ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క గురువారం ఎర్రవెల్లి నివాసంలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసారు. మరికొద్ది రోజుల్లో, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా, జాతరను సందర్శించాల్సిందిగా కోరుతూ కేసీఆర్ గారిని ప్రభుత్వం తరఫున వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా, శాలువాకప్పి ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రులు కేసీఆర్ గారికి మేడారం ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా... తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ శోభమ్మ దంపతులు, వారిని పసుపు కుంకుమ వస్త్రలు, తాంబులాలతో సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు.కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందు స్వీకరించిన మహిళా మంత్రులు, కాసేపు పరస్పర యోగక్షేమాలు, ఇష్టాగోష్టి అనంతరం మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు.కాగా.. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, సాదర ఆహ్వానం పలికారు.

# ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## ఏవో మల్లేష్ కుమార్




సి.బెళగల్ మండల కేంద్రంలోని శివ సాయి ఫర్టిలైజర్స్ దుకాణాన్ని ,మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఏమో మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఎరువు మందుల శాంపిల్ పరీక్ష నమూనాలను తీసుకొని,ఈ నమూనాలను విశాఖపట్నం మరియు తిరుపతి ల్యాబ్ లకు పంపుతున్నట్లుతెలియజేశారు. డీలర్లు ఎరువు పురుగు మందులు అధిక ధరల అమ్మినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని,,అదేవిధంగా రైతులకు తప్పకుండా రసీదు బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.





గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గంలో బిఎల్ఏ మీటింగ్‌కు హాజరైనా కాంగ్రెస్ నాయకులు తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు నర్మదాసింగ్ ,ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు ఇష్తాకార్ ,షా మెహమ్మద్ ఆరీఫ్,వెంకటేష్ ,తదితరులు

# విజయవాడలో ఆవకాయ్ - అమరావతి ఫెస్టివల్ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఆవకాయ ఉత్సవాలు జరుగుతున్నాయి. కృష్ణా నదీతీరం ఓ వైపు కనకదుర్గ ఆలయ ఆధ్యాత్మిక వైభవం మరోవైపు ఉన్నాయి తెలుగు సినిమా వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ఆవకాయ ఫెస్టివల్ నిర్వహించుకుంటున్నాం. ఆవకాయ్ అనగానే గుర్తొచ్చేది ఆంధ్రప్రదేశ్. అది మన సాంప్రదాయం..సాంస్కృతిక వైభవం

నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగ, గోదావరి జిల్లాల్లో కోడి పందేలు ఇలా వరుస సంబరాలు జరుగుతున్నాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పేలా కార్యక్రమాలను నిర్వహించుకోవాలి. తెలుగు వారసత్వాన్ని గుర్తు చేసుకుంటూ ముందుకెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం ఆహారం అంటే ప్రపంచంలో గుర్తొచ్చేది ఇండియానే...ఇండియాలో గుర్తొచ్చేది కమ్మనైన ఆంధ్రా వంటకాలే. ఎక్కడ టళ్లు నిర్వహించినా ఏపీ వాళ్లే ఉంటారు..షెఫ్ లు ఏపీ వాళ్లే ఉంటారు ప్రపంచానికి ఆతిధ్యమిచ్చే పరిస్థితి మన ఏపీకి వస్తుందనడంలో అతిశయోక్తి లేదు గత పాలనలో పండుగలు లేవు ఉత్సవాలు లేవు. అసలు హాయిగా స్వేచ్ఛగా నవ్వుకున్న సందర్భమూ లేదు కూటమి వచ్చాకే విజయవాడ దసరా ఉత్సవాలు జరిగాయి.


దసరా అంటే గతంలో మైసూర్, కలకత్తా మాత్రమే గుర్తొచ్చేవి, ఇప్పుడు విజయవాడ పేరు కూడా గుర్తొచ్చేలా చేశారు. ఒక్కో రాష్ట్రానికి ఒక సంస్కృతి ఉంటుంది. తమిళనాడులో జల్లికట్టు ఉంటుంది. చిత్తూరు జిల్లాలో కూడా జల్లికట్టు జరుపుకుంటారు. ఆచారాలను, సంస్కృతిని కాపాడుకోవాలి. వాటిని మర్చిపోతే మన చరిత్ర మనమే మర్చిపోయినట్లు అవుతుంది తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవాలనే బాధ్యతతో ఇవన్నీ చేపడుతున్నాం. ఈ ఉత్సవ్ లో భాగంగా సంస్కృతీ, సాహిత్యం, సినిమాల గురించి మాట్లాడుకుంటున్నాం. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే కృష్ణా, గోదావరి పుష్కరాలు రావటం నా అదృష్టం ప్రకృతిని, నదులను పూజిస్తాం కాబట్టే 12 ఏళ్ల క్రితం కృష్ణమ్మకు హారతి కార్యక్రమాన్ని ప్రారంభించాం.

ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీ వల్ల ఈ ప్రాంతంలో పుష్కలంగా పంటలు పండి అన్ని విధాలా అభివృద్ధి జరిగింది తెలుగుకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అంతా కలిసి మెలసి ఉండటం మన సంస్కృతిలో భాగం. తెలుగు జాతి అంటేనే ఆతిథ్యం, మంచితనం, నైపుణ్యం, విలువలు, సామర్ధం. అందుకే తెలుగువారు ఎక్కడున్నా నెంబర్ వన్. ఆంధ్రాప్రెన్యూర్స్ గా ఈ ప్రాంతం వాళ్లు మంచి పేరు తెచ్చుకున్నారు.

క్రియేటివ్ నెస్ కు చిరునామాగా తెలుగు సినిమా ఉంది. భక్త ప్రహ్లాద నుంచి బాహుబలి వరకూ విజయాలు సాధించారు తెలుగు వారు ఉన్నంత వరకూ వారి గుండెల్లో ఎన్టీఆర్ ఉంటారు. ఏఎన్ఆర్, కృష్ణ, శోభన్ బాబు, ఎస్వీఆర్, చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బాలయ్య ఈ ప్రాంతం వారే

బాలివుడ్, కోలివుడ్, హాలివుడ్ ఇలా ఎన్ని ఏమున్నా తెలుగు హీరోలు ప్రత్యేకమే. సినిమాలకు మనవాళ్లు వన్నె తెచ్చారు సంస్కృతి, సాహిత్యం సినిమా తెలుగు ప్రజల బలం.

× అన్ని ఇజాలనూ మించి టూరిజం అతిపెద్ద ఆర్థిక వనరుగా మారింది.× పర్యాటకం అభివృద్ధి చెందాలంటే ఆతిథ్యం ఇచ్చే మనస్తత్వం ఉండాలి× వచ్చే పదేళ్లలో ఏపీలో 50 వేల నుంచి 1 లక్ష రూమ్ లు ఆతిథ్యరంగానికి అందుబాటులోకి తీసుకువస్తాం× గోవా బీచ్ గురించి మాట్లాడుకునే వారు త్వరలో సూర్యలంక బీచ్ అందాల గురించి చెప్పుకునే పరిస్థితి వస్తుంది× పోలవరంలో పాపికొండలు, ఫ్లెమింగో ఉత్సవాలు, గండికోట, అరకు ఉత్సవాలు నిర్వహిస్తాం× మన అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్ గా మారుతుంది. × ఏపీ ట్రావెల్ మార్ట్ ఈవెంట్ పేరుతో 9 జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ చేపడతాం× శ్రీ వేంకటేశ్వరస్వామి నెలవైన తిరుమల మన రాష్ట్రంలో ఉండటం మన అదృష్టం× అమరావతికి అపజయం అనే మాటే లేదు. శక్తివంతమైన రాష్ట్రంగా ముందుకెళ్తాం× క్రియేటివ్ ఎకానమీలో ముందుకెళ్లేలా పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం× సంక్రాంతి అనగానే పల్లెలకు వెళ్తూ



సంప్రదాయంగా వేడుకలు నిర్వహించుకుంటాం× సంక్రాంతికి అంతా జన్మభూమితోనూ, జన్మనిచ్చిన వారితో మమేకం కావాలని పిలుపునిస్తున్నాను× ఆవకాయ ఒక్కటే హాట్ కాదు, ఏపీ చాలా రిచ్ ఫుడ్ అందిస్తుంది. × ఆహారంలో ఆతిథ్యంలో, పరిశ్రమలో ఏపీని మించినవారు ఎవరూ లేరు× దేశంలోనే 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయని బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ఇచ్చింది × పీపీపీ విధానంలో 30 శాతం ప్రాజెక్టులను కేంద్రం ఏపీలోనూ, మిగతా 70 దేశంలోని ఇతర ప్రాంతాల్లో చేపడుతోంది× అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ. విజయవాడ, గుంటూరు, మంగళగిరి అమరావతిలో భాగమైపోతాయి× ఎవరు ఏ విధంగా బాధపడినా అమరావతి ప్రపంచంలో బెస్ట్ డైనమిక్ సిటీ అవుతుంది. భద్రత, శుభ్రత ఉంటేనే పర్యాటకులు ఆకర్షితులు అవుతారు. మోసాలు జరిగే ప్రాంతాలకు ఎవరూ వెళ్లరు.

# రెసిడెన్షియల్ స్కూల్స్ మొదటి విడతలో పూర్తయ్యే వాటిలో ఎక్కువగా బాలికలకు కేటాయించాలి రేవంత్ రెడ్డి




యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మొదటి విడతలో పూర్తయ్యే వాటిలో ఎక్కువగా బాలికలకు కేటాయించాలని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆదేశించారు. రానున్న మూడేళ్లలో ప్రతి నియోజకవర్గంలోనూ బాలురు, బాలికలకు ఒకొక్కటి చొప్పున వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టంగా చెప్పారు.

విద్యా శాఖకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఆధునిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ లో మార్పులపై సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రస్తుతం బాలికలకు కేటాయించిన నియోజకవర్గంలో మరో విడతలో బాలురకు కేటాయించాలి.

ఈ స్కూళ్లలో సోలార్ కిచెన్ల నిర్మాణాలను పీఎం కుసుమ్ లో చేపట్టే అవకాశాలను పరిశీలించాలి. వీటి నిర్మాణాలకు సంబంధించి బిల్లులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 23 నూతన పాఠశాల భవనాలు నిర్మాణాలు వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి రావాలి. బాచుపల్లి పాఠశాలకు ప్రస్తుతం ఉన్న స్థలం సమీపంలో ఒకటిన్నర ఎకరాన్ని ఆ పాఠశాల నిర్మాణానికి కేటాయించాలి.

ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు తగినట్లు ఒకటి నుంచి పదో తరగతి వరకు సిలబస్ మార్పుపై కసరత్తును వెంటనే ప్రారంభించాలి.

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం పనులు వేగవంతం చేయాలి.

పాలిటెక్నిక్ కళాశాలల్లో నూతన కోర్సులు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం చేసుకున్నందున దానిని త్వరగా అమలయ్యేలా చూడాలి.

పాలిటెక్నిక్ కళాశాలలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి కచ్చితంగా ఉద్యోగం లభించేలా సిలబస్, బోధన అందించాలి.

ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

తగినంత స్థలం, అవసరమైన మద్దతు అందజేస్తే పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయగలమని సమావేశంలో పాల్గొన్న అక్షయపాత్ర ప్రతినిధులు తెలియజేశారు. ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి అందరికీ సకాలంలో భోజనం అందేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారుల ను ఆదేశించారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలం కేటాయింపు లేదా 99 సంవత్సరాలకు లీజు తీసుకునే అంశంపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడి త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారికి సూచించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు , పి. సుదర్శన్ రెడ్డి , వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తో పాటు ఉన్నతాధికారులు, ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్ మొలుగరం , యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్.సుబ్బారావు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నరేగా లోమహాత్మా గాంధీ పేరు తొలగించడం అన్యాయం ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ మన్ రేగా చట్టం విప్లవాత్మక చట్టం. ఇది సోనియాగాంధీ మానస పుత్రిక. ఈ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతంలో విప్లవాత్మక మార్పులు జరిగాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోనియాగాంధీ గారు ఎంతో శ్రమించి పేదలకు పని చట్టాన్ని కల్పించారు. మోడీ కి ఏ చట్టానికి గాంధీ పేరు ఉన్నదనో, కాంగ్రెస్ పార్టీ ఈ చట్టం తెచ్చిందనో వారు ఈ చట్టాన్ని రద్దు చేశారు. పని హక్కు చట్టాన్ని రూపొందించి, కనీస వేతనాన్ని ఇచ్చే విదంగా ఉన్న చట్టాన్ని రద్దు చేశారు. మోడీ గ్రామీణ ప్రాంత కూలీలకు పని హక్కు మీద ప్రభావం చూపించే విధంగా మార్పు చేశారు.. జాబ్ కార్డ్ ఉన్న వారికి కనీసం 100 రోజులు కనీస వేతనం లభించేది. మోడీ నరేగా గ్రామ పంచాయతీ లకు ఉన్న హక్కును తీసేసారు. మోడీ తెచ్చిన కొత్త చట్టం గ్రామీణ కూలీలకు మరణ శాసనం లాంటిది. గతంలో మొత్తం నరేగా నిధులను కేంద్రమే భరించేది. 40 శాతం బడ్జెట్ లో కోత పెట్టి రాష్ట్రాల మీద భారం మోపారని అన్నారు.

దీన్ని సహించేది లేదు. నరేగా చట్టం మార్పులను తీవ్రంగా వ్యతిరేకించాలి. నరేగా చట్టంలో మహాత్మాగాంధీ పేరు ను తొలగించడం, చట్టం లో నిధులను పని హక్కులను తొలగించడాన్ని నిరసిస్తూ 12 వేల గ్రామ పంచాయతీలలో తీర్మాణం చేయాలి. బీజేపీ కుట్రలను తిప్పికొట్టి అన్ని గ్రామ పంచాయతీలను నరేగా అంశాలపై తీర్మానాన్ని చేసి 12 వేల పంచాయతీల తీర్మానాన్ని రాష్ట్రపతి కి అందించాలి..నరేగా చట్టాన్ని తిరిగి యధావిధిగా కొనసాగేలా ఉద్యమించాలని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఆలస్యం...

విజయవాడ, జనవరి 8, తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలకు అంతా రెడీ అవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు జరుగుతోంది. ఇదే టైమ్‌లో ఏపీలో కూడా లోకల్ బాడీ, మున్సిపల్ ఎలక్షన్స్‌కు వేగంగా అడుగులు పడ్డాయి. ఈ జనవరిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు స్టేట్ ఈజీ సిద్ధమైంది. వార్డుల విభజన, ఓటర్ల జాబితా తయారీ స్పీడప్ చేసింది. కూటమి పార్టీలు కూడా ఎన్నికల వ్యూహాల్లో బిజీగా అయిపోయాయి. కట్ చేస్తే ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు, మున్సిపల్ పోల్స్ ఇప్పట్లో జరిగే పరిస్థితి లేదన్న టాక్ బయలుదేరింది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది. మార్చిలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. కానీ అంతలోపే జనగణన స్టార్ట్ అవుతుంది. దీంతో పంచాయితీల విలీనం, విభజన.. సేమ్‌టైమ్ మున్సిపాలిటీల విలీనం, విభజనకు అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఏపీలో మున్సిపల్ ఎన్నికలు ఆలస్యం అవుతాయని అంటున్నారు. లేటెస్ట్ డెవలప్‌మెంట్ ప్రకారం జనగణన తర్వాతే ఏపీలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందట. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా మున్సిపల్ ఎన్నికలపై స్పష్టత ఇచ్చేశారు. ఈ ఏడాది కేంద్రం జనగణన నిర్వహిస్తోంది. ఈ ప్రాసెస్ అంతా పూర్తి కావడానికి కనీసం ఆరు ఏడు నెలలు పడుతుందట. జనగణన మొత్తం పూర్తి అయి.. ఓ క్లారిటీ రావాలంటే ఏడాది సమయం పక్కా పడుతుందని.. 2026 డిసెంబర్ వరకు జనగణన మొత్తం పూర్తవుతుందని భావిస్తున్నారట. దాంతో జనగణన కంప్లీట్ అయ్యాకే ఆ వివరాలు అన్నీ చూసుకుని కొత్త డేటా ప్రకారం ఎన్నికలు పెట్టాలనేది కూటమి ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. 2027 స్టార్టింగ్‌లో లోకల్ బాడీస్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉందట ఏపీ సర్కార్. ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 2011 జనాభా లెక్కల వివరాలే ఉన్నాయి. ఆ తర్వాత అయితే 2021లో కరోనా కారణంగా జనగణన జరగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం జనగణనను చేయాలని డిసైడ్ అయింది. దీంతో ఏపీలో ఎన్నికలు వాయిదా పడతాయని అంటున్నారు. కొత్త లెక్కలతో సామాజిక సమీకరణలు కూడా చూసుకుని పూర్తి సమాచారంతో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రిజర్వేషన్ కూర్పు చేస్తారని చర్చ జరుగుతోంది. ఇక మార్చితో మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గం గడువు ముగుస్తుంది. దాంతో పాలక మండళ్లు రద్దు అవుతాయి. అయితే తొమ్మిది నెలల నుంచి ఏడాది దాకా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే లోకల్ బాడీస్ పాలన సాగుతుందని అంటున్నారు. ఇక విజయవాడని గ్రేటర్‌గా మార్చాలనే ప్రతిపాదన ఉందట. తిరుపతి కార్పొరేషన్‌ను కూడా గ్రేటర్‌గా చేసే ఆలోచన ఉందంటున్నారు. ఈ డిమాండ్లపై కూడా జనగణన లెక్కలు వచ్చాక.. 2027లోనే ఓ అంచనాకు వస్తారని అంటున్నారు. ఫైనల్‌గా ఈ ఏడాదిలో మున్సిపల్ ఎన్నికలు అయితే ఉండవంటున్నారు. దాంతో ఇటు కూటమి పార్టీలకు.. ఇటు వైసీపీకి స్థానిక వ్యూహాలు రచించేందుకు ఇంకో ఏడాది టైమ్ దొరికినట్లు అయింది.

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనగణన తరువాత ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. దీంతో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది జరిగే అవకాశం లేదని ప్రచారం మొదలైంది. 2027 ప్రథమార్థంలో జరుగుతాయని టాక్ నడుస్తోంది. కొద్దిరోజుల కిందట రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభించారు. కానీ ఇప్పుడు జనగణన తెరపైకి రావడంతో.. అది పూర్తయిన తర్వాతే ఎన్నికలు అని స్పష్టమవుతోంది.

× 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ముందుగా పంచాయితీ ఎన్నికలు జరగగా.. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చివరిగా మండల, జిల్లా ప్రాదేశికాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించారు.

× పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరితో గడువు ముగియనుంది. అయితే ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత మిగతా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది ప్రభుత్వం.

× మార్చి వరకు మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్లకు గడువు ఉంది. జిల్లా పరిషత్తులకు అయితే జూన్ వరకు గడువు ఉంది.

× ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. అది కొలిక్కి రావాలంటే ఈ ఏడాది డిసెంబర్ పడుతుంది. అందుకే కొత్త జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి అనుకుంటే 2027 వరకు ఆగాల్సిందే.

× ప్రస్తుత జనాభా లెక్కలు 2011 వరకు మాత్రమే ఉన్నాయి.. ప్రతి పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన 2021లో కరోనా కారణంగా జరగలేదు. అందుకే ఇప్పుడు జనగణన పూర్తి చేసే పనిలో ఉంది కేంద్ర ప్రభుత్వం. ఒకవేళ పాత జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలకు నిర్వహించాలి అంటే ముందుగా పంచాయతీలను పూర్తి చేస్తారు.

× అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ప్రత్యేక నిధులు వర్తించవు. అదే జరిగితే గ్రామాల్లో మౌలిక వసతులు నిలిచిపోతాయి. అది ప్రభుత్వానికి ఇబ్బంది కరం. అందుకే ఎంత మాత్రం ఎన్నికలు నిర్వహించేందుకే ప్రభుత్వం మొగ్గు చూపుతోందని తెలుస్తోంది.

# హైవేల నిర్మాణంలో 2 గిన్నిస్ రికార్డులు

కర్నూలు, జనవరి 8,ఏపీలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి రెండు గిన్నిస్ వరడల్డ్ రికార్డులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. భారత జాతీయ రహదారుల సంస్థ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఘనతను సాధించింది.బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా, కేవలం 24 గంటల వ్యవధిలో నిరంతరాయంగా 28.95 లేన్-కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, 10,675 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును వేయడం ద్వారా రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ప్రపంచస్థాయి రహదారి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే భారత ప్రభుత్వ సంకల్పానికి మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గదర్శకత్వానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.ఈ అసాధారణ విజయం ఇంజనీర్లు, కార్మికులు మరియు ఫీల్డ్ టీమ్‌ల అంకితభావంతో సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన అత్యంత కఠినమైన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూనే ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఇదే ఉత్సాహంతో జనవరి 11, 2026 నాటికి ఈ ప్రతిష్టాత్మక కారిడార్‌లోని ప్యాకేజీ 2, 3లలో మరో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించేందుకు బృందం సిద్ధమవుతోంది. భారతదేశం నిర్మిస్తోంది.. ఆంధ్రప్రదేశ్ అందిస్తోంది అనే నినాదానికి ఈ ప్రాజెక్ట్ ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక కారిడార్ బెంగళూరు, విజయవాడ మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించనుంది. ఇది రాయలసీమ మరియు కోస్తా ఆంధ్ర ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధికి కీలకం కానుంది. గతంలో మహారాష్ట్రలోని అమరావతి-అకోలా మధ్య 75 కిలోమీటర్ల సింగిల్ లేన్ రహదారిని 105 గంటల్లో నిర్మించి ఎన్‌హెచ్‌ఏఐ రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 24 గంటల్లోనే ఇంత భారీ స్థాయిలో కాంక్రీట్ వేయడం మరో మైలురాయి. ఇటువంటి భారీ పనుల కోసం పేవర్ మెషీన్స్, అత్యాధునిక 'బిటుమిన్ మిక్సింగ్ ప్లాంట్లను' ఉపయోగిస్తారు, ఇవి గంటకు వందల టన్నుల మెటీరియల్‌ను ప్రాసెస్ చేయగలవు.

# కేతిరెడ్డి ఆన్ ఫైర్...

అనంతపురం, జనవరి 8, ధర్మవరం రాజకీయం మరింత వేడెక్కనుంది. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే మళ్లీ గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని కేతిరెడ్డి మొదలుపెట్టనున్నారు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి ధర్మవరంలో ఆయన తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై గతంలో అధికారలో ఉన్నప్పుడు కబ్జా ఆరోపణలు చేసినప్పటికీ వాటిని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరూపించలేకపోయారని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అంటున్నారు. నిజానికి గత ఎన్నికల్లో తన ఓటమిని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తట్టుకోలేకపోయారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలు, సమస్యలను వెంటనే పరిష్కరించే తనను ఓడించారంటే తాను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానంటున్నారు.

అందుకే పార్టీ అధికారంలో కోల్పోయిన తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఒకానొక దశలో వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడానికి కూడా వెనుకాడలేదు. మద్యం విషయంలో తమ ప్రభుత్వం విఫలమయిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా తమకు అవకాశం లేదని చెప్పారు. సీఎంవోలో ధనుంజయ్ రెడ్డి వ్యవహార శైలిపై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నాడు ధ్వజమెత్తారు. తాను ఉన్నది ఉన్నట్లు మాట్లాడతానని, తాను వైసీపీలోనే కొనసాగుతానని తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వివరణ ఇచ్చారు. జగన్ కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను మర్చిపోవడం, వాలంటీర్లనే సర్వస్వంగా భావించడం ఈ దుస్థితికికారణమని కూడా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.అలాంటి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. కేతిరెడ్డి ఒకసారి కాంగ్రెస్ నుంచి మరొక సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో ఓటమికి తాను కారణం కాదన్న ధోరణి ఆయనలో స్పష్టంగా ఇప్పటికీ కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రజలతో తాను మమేకమైన తీరు ఓటమి అసాధ్యమన్న భావనలోనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. అందుకే మరొకసారి గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు మూడేళ్ల ముందే ధర్మవరంలో తిరిగి గెలుపొంది తనపై వచ్చిన విమర్శలకు చెక్ పెట్టాలన్న యోచనలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నట్లు కనపడుతుంది.

# మిర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

## చెట్టును ఢీకొన్న కారు?. నలుగురు విద్యార్థులు మృతి

రంగారెడ్డి జిల్లా మిర్జాగూడ సమీపంలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మోకిలా నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.

ప్రమాదంలో మృతి చెందినవారిని సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్గా పోలీసులు గుర్తించారు. ప్రమాద సమయంలో కారులో మొత్తం ఐదుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందో తెలుసా

విజయవాడ, జనవరి 8,కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత గ్రౌండ్ లెవెల్ రియాలిటీని చంద్రబాబుకు చేరకుండా కొందరు అడ్డుపడుతున్నారన్నవిమర్శలున్నాయి. తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్నది పార్టీ నాయకత్వానికి తెలియడం లేదా అంటే లేదనే సీనియర్ నేతలు అంటున్నారు. క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయిలో నియమించి నెలవారీ జీతాలు చెల్లించి పెట్టుకున్న వారు సయితం పెద్దగా యాక్టివ్ గా లేరని సాక్షాత్తూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పడం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ లు కేవలం కేంద్ర రాష్ట్ర పార్టీ కార్యాలయంలోని మూడో అంతస్తు నుంచి వచ్చే నివేదికలను చూసి సంబపరపడుతున్నారని, కానీ గ్రౌండ్ లెవెల్లో జరుగుతున్న విషయాన్ని తెలుసుకోలేకపోతున్నారని కొందరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా బయటపెడుతున్నారు.దీంతో పాటు అధికారులు తీసుకుంటున్నారో.. లేక మంత్రుల నిర్ణయమో తెలియదు కానీ.. వైసీపీ నేతలకు, కాంట్రాక్టర్లకు పనులు బాగా ఈ కూటమి ప్రభుత్వంలో అవుతున్నాయన్న ఆవేదన కూడా కార్యకర్తల్లోనూ, నేతల్లోనూ ఉంది. ఆ విషయం కూడా తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియాలో పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ ఇప్పుడు టీడీపీ హయాంలో చేసిన పనులకు కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడాన్ని వారు అభ్యంతరం చెబుతున్నారు. అసలు ప్రభుత్వంలో ఏం జరుగుతుందన్నది చంద్రబాబుకు తెలిసి జరుగుతుందా? లేక తెలియక జరుగుతుందా? అని నెట్టింట్లో కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.ఇక తాజాగా తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలకు వచ్చినప్పుడు వైసీపీ నేతలకు టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శనాలు చేయించడం కూడా సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ఫైర్ అవుతున్నారు. అసలు ప్రభుత్వంలో ఏం జరుగుతుంది? రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలు చంద్రబాబు, లోకేశ్ కు చేరకుండా ఎవరైనా అడ్డుపడుతున్నారా?అన్న అనుమానాలను కూడా వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు, లోకేశ్ లు క్యాడర్ కోసం, పార్టీ కోసం కష్టపడిన వారి కోసం నిచేస్తామంటుంటే అందుకు విరుద్ధంగా పనులు జరుగుతుండటం పట్ల కార్యకర్తలు, నేతల్లో అసంతృప్తి వ్యక్మవుతుంది. ఇప్పటికైనా చంద్రబాబు పాలనలో ఏం జరుగుతుందో సరి చూసుకోవాలంటూ కార్యకర్తలు కోరుతున్నారు.

# అచ్చెన్నకు షాక్....



విజయవాడ, జనవరి 8, ఆంధ్రప్రదేశ్ మంత్రి అచ్చెన్నాయుడుకు పార్టీ నాయకత్వం షాక్ ఇచ్చింది. ఆఫ్కాఫ్ ఛైర్మన్ రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ మత్స్యకారుల ఫెడరేషన్ ఛైర్మన్ ఎన్నికలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలు సీరియస్ గా తీసుకున్నారు. అచ్చెన్నాయుడు కర్నూలు జిల్లాకు చెందిన నవీన్ పేరును ప్రతిపాదించారు. కొల్లు రవీంద్ర రాంప్రసాద్ కు మద్దతిచ్చారు. అయితే ఇరు వర్గాలు క్యాంప్ లను నిర్వహించడంతో పార్టీ నాయకత్వం దృష్టికి వచ్చింది.దీంతో తాము సూచించిన వారు మాత్రమే నామినేషన్ వేయాలని పార్టీ హైకమాండ్ సూచించింది. చివరకు ఆఫ్కాఫ్ ఛైర్మన్ గా రాంప్రసాద్ పేరును అధినాయకత్వం సూచించింది. దీంతో ఆయన ఒక్కరే నామినేషన్ వేశారు. రాంప్రసాద్ కడప జిల్లాకు చెందిన వారు. దీంతో అచ్చెన్నాయుడు మద్దతిచ్చిన నవీన్ నామినేషన్ వేయలేదు. పార్టీ హైకమాండ్ కొల్లు రవీంద్ర వైపు మొగ్గు చూపినట్లయింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేసినట్లు సమాచారం. అయితే ఇందులో కీలకమైన విషయం ఏంటంటే మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడును కేబినెట్ నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. ఈ మేరకు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అయితే అదే సమయంలో అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు.అదీ పార్టీ పరంగా పదవి ఇచ్చేందుకు సిద్ధమయినట్లు తెలిసింది. అచ్చెన్నాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చేయాలని చంద్రబాబు దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది.అచ్చెన్నాయుడు సీనియర్ నేత. కొన్ని దశాబ్దాల నుంచి కింజారపు కుటుంబానికి టీడీపీతో అనుబంధం ఉంది. పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, లేనప్పటికీ ఆ కుటుంబం వేరే పార్టీ వైపు చూడలేదు. శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే కాకుండా ఉత్తరాంధ్రలోనూ టీడీపీకి మంచి పట్టున్న ఫ్యామిలీగా కింజారపు కుటుంబానికి పేరుంది. ఇప్పటికీ కేంద్రమంత్రివర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడుపై చంద్రబాబుకు కాని, లోకేశ్ కు కాని సదాభిప్రాయం ఉంది. ముఖ్యంగా లోకేశ్ కు రామ్మోహన్ నాయుడు సన్నిహితుడు కావడంతో పాటు ఎర్రన్నాయుడు కుమారుడిగా ఆయనకు కేంద్ర మంత్రి పదవి దక్కింది. రామ్మోహన్ నాయుడు ఎప్పుడూ జిల్లా రాజకీయాల్లో కానీ, ఇతర విషయాల్లోనూ జోక్యం చేసుకోరన్న పేరుంది.కానీ అచ్చెన్నాయుడు మాత్రం ఈ దఫా అనేక నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివాదాలు కూడా చంద్రబాబుకు తలనొప్పిని తెచ్చిపెడుతున్నాయంటున్నారు. ఆప్కాఫ్ ఛైర్మన్ పదవి విషయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రల మధ్య వివాదం కూడా ఈ నిర్ణయానికి కారణమంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడిని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే సామాజికవర్గం పరంగా బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని, ప్రస్తుత అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. దానివల్ల అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇచ్చినట్లవుతుందని చంద్రబాబు భావిస్తున్నారంటున్నారు. అదే సమయంలో భారీగా మంత్రివర్గంలో మార్పులు చేయాలని కూడా చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. ఎవరు ఇన్ ? ఎవరు అవుట్ ? అన్నది ఇంకా క్లారిటీ రాకపోయినా విస్తరణలో మాత్రం అచ్చెన్నను కేబినెట్ నుంచి తొలగించి పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. మరి చంద్రబాబు నాయుడు నిర్ణయంపై మరికొద్ది రోజుల్లోనే స్పష్టత రానుంది.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ

నెల్లూరు, జనవరి 8, నెల్లూరు జిల్లా ఉదయగిరి టీడీపీలో అంతర్గత విభేదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఎన్నికలప్పటి నుంచే ఉప్పు-నిప్పుగా ఉంటున్నారట. తనను బద్నామ్ చేయాలన్నదే బొల్లినేని టార్గెట్ అంటూ ఎమ్మెల్యే రగిలిపోతున్నారు.అవకాశం దొరికితే అడ్డంగా బుక్ చేసి తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాసుకొని కూర్చున్నారని మండిపడుతున్నారు. గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకుండా కుట్ర చేసిన నేతతో కలిసి బొల్లినేని..కొత్త జిమ్మిక్కులకు తెరలేపారన్నది ఎమ్మెల్యే అలిగేషన్. అయితే ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలకు భయపడేది లేదంటూ గట్టి రియాక్ట్ అవుతున్నారు ఎమ్మెల్యే.కుట్రలు చేస్తున్నదెవరైనా దూల తీరుస్తానంటూ వార్నింగ్‌లు ఇస్తున్నారు. మీ జాతకాలు తీసుకెళ్లి అధిష్టానం దగ్గర పెడతానంటూ హెచ్చరిస్తున్నారు. ఇలా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పొలిటికల్ ఫైట్ నడుస్తుండగానే..రీసెంట్‌గా ఈ ఎపిసోడ్‌లోకి ఓ లేడీ ఎంట్రీ ఇవ్వడం మరింత హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఇటు ఎమ్మెల్యే..ఇటు మాజీ ఎమ్మెల్యే..మధ్యలో లేడీ అన్నట్లుగా ఆసక్తికరంగా మారింది ఇష్యూ.గత ఎన్నికల్లో బొల్లినేని రామారావు ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడగా.. టికెట్ తెచ్చుకున్న కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బొల్లినేని రామారావు మధ్య అంతర్గతంగా గ్యాప్ నడుస్తూనే ఉందట. ఏదో ఒక ఘటనతో ఇద్దరి మధ్య అంతర్గత విభేదాలు అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయట.ఇటీవల ఉదయగిరి నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులను ఇతర ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లకు అప్పగించారు ఎమ్మెల్యే. ఆ కాంట్రాక్టర్లను బొల్లినేని రామారావు వర్గం బెదిరించిందనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల అభివృద్ధిని అడ్డుకుంటే..తాటతీస్తా..! తొక్కుకుంటూ వెళ్తా..అంటూ..ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కామెంట్స్ చేశారట.బొల్లినేని రామారావును ఉద్దేశించే ఎమ్మెల్యేలా ఇలా మాట్లాడారన్న చర్చ ఉండనే ఉంది. అంతేకాదు గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకుండా వ్యతిరేకంగా పనిచేసిన బొబ్బూరు వెంగళరావును..బొల్లినేని దగ్గర చేర్చుకుని కుట్రలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ఎమ్మెల్యే.అయితే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య విభేదాలు రచ్చకెక్కి చర్చకు దారితీస్తున్న వేళ..ఈ ఎపిసోడ్‌లోకి వెంగమాంబ అనే మహిళ ఎంట్రీ ఇచ్చింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ఆమె ఆరోపణలు చేసిన వీడియో వైరల్ అయింది. కాకర్ల సురేష్‌ను సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పించుమని అడిగితే..నీకు ఉద్యోగం కంటే రాజకీయాలే బాగా సూట్ అవుతాయని ఆశ కల్పించారని చెప్పింది.ఇప్పుడేమో పాలిటిక్స్ నీకెందుకు హ్యాపీగా వ్యాపారం చేసుకో అంటూ మోసం చేశారని వెంగమాంబ ఆరోపించింది. ఆమె ఆరోపణలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్..కొట్టి పారేశారు. కొందరు టీడీపీ నేతలే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను పురమాయించి వీడియోలు చేయించి కుట్ర చేస్తున్నారని ఫైరయ్యారు. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న కుట్రలను చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానంటున్నారు.అంతేకాదు కొందరు తనను రెండున్నరేళ్లలో తిరిగి అమెరికా పంపుతానని వాట్సప్ స్టేటస్ పెట్టుకుంటున్నారని.. అది వాళ్ల వల్ల సాధ్యం కాదంటున్నారు కాకర్ల సురేష్. ఇక్కడే ఉంటా..కుట్రలు చేస్తున్న ఒక్కొక్కరి దూల తీరుస్తా..అంటూ హెచ్చరించారు. అయితే వెంగమాంబ అనే మహిళ ఆరోపణల వెనక మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, టీడీపీ నేత వెంగళరావులు ఉన్నారన్న గుసగుసలు కాక రేపుతున్నాయి. ఉదయగిరిలో తమ్ముళ్ల తగువకు అధిష్టానం ఎలా చెక్ పెడుతుందో చూడాలి మరి.

## గూడూరు అరుంధతి వాడలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు గూడూరు డిఎస్పి గీతా కుమారి ఆధ్వర్యంలో గూడూరు పట్టణం అరుంధతి వాడలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. మొత్తం 600 గృహాలు తనిఖీ చేసారు. సరైన పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు..

# ఎమ్మెల్యే ముద్దు... ఎంపీ వద్దు

శ్రీకాకుళం, జనవరి 8, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పై చాలా ఆశలు పెట్టుకుంది. అందుకే ఆ పార్టీ సీనియర్లకు ఇప్పుడు పెద్దపీట వేస్తోంది. శాసనమండలిలో వైసీపీ పక్ష నేతగా బొత్స సత్యనారాయణకు అవకాశం ఇచ్చింది. ఇక ధర్మాన ప్రసాదరావుకు తాడేపల్లి కార్యాలయ బాధ్యతలతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇదంతా ఉత్తరాంధ్రలోని ఉమ్మడి మూడు జిల్లాల్లో బలం పెంచుకోవడానికి స్పష్టమవుతోంది. ఉత్తరాంధ్రలో మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

ఐదు పార్లమెంటు స్థానాలు కొనసాగుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చింది. అయితే 2029 ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని భావిస్తోంది ఆ పార్టీ. అయితే అసెంబ్లీ స్థానాలకు పర్వాలేదు కానీ.. పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదు. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అరకు, అనకాపల్లి, విశాఖపట్నం పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. అందులో ఒక్క అరకులోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ తనుజారాణి ఉన్నారు. మిగతా చోట్ల కూటమి ఎంపీలే కొనసాగుతున్నారు. శ్రీకాకుళం నుంచి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం నుంచి కలి శెట్టి అప్పలనాయుడు, విశాఖ నుంచి శ్రీ భరత్, అనకాపల్లి నుంచి సీఎం రమేష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో సీఎం రమేష్ ఒక్కరే బిజెపి నుంచి ఎంపీగా ఉన్నారు. అయితే టిడిపి కూటమి నుంచి సిట్టింగ్ ఎంపీలు మరోసారి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం పోటీ చేసేందుకు నేతలు ముందుకు రావడం లేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఆ బాధ్యతను బొత్స సత్యనారాయణకు అప్పగించినట్లు ప్రచారం నడుస్తోంది.శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడుసార్లు ఎంపీ అయ్యారు. బలమైన అభ్యర్థిగా మారారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయనను ఢీకొట్టడం అంటే చాలా కష్టం. 2019 ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంలో మాత్రం రామ్మోహన్ నాయుడు గెలిచారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను ఐదు చోట్ల వైసిపి గెలిచింది. కానీ రామ్మోహన్ నాయుడు మాత్రం గెలిచారు ఎంపీగా. గడిచిన ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి ఓడిపోయారు పేరాడ తిలక్. 2019లో దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేసి ఓడిపోయారు. 2014లో రెడ్డి శాంతి పోటీ చేసి అలానే ఓడిపోయారు. అయితే ఈసారి తమ్మినేని సీతారాం పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే రామ్మోహన్ నాయుడు కు ధీటైన అభ్యర్థిని రంగంలోకి దించాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నారు. కానీ ఎవరు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ధర్మాన ఫ్యామిలీ నుంచి ఒకరిని బరిలో దించితే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.విజయనగరం ఎంపీగా ప్రస్తుతం కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ పై గెలిచారు. 2029 ఎన్నికల్లో మరోసారి బెల్లాన చంద్రశేఖర్ పోటీ చేస్తానని చెబుతున్నారు. కానీ ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు బొత్స ఝాన్సీ లక్ష్మి ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో ఆమె ఇదే స్థానం నుంచి ఎంపీగా ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ నుంచి ఆమె పోటీ చేశారు. మరోవైపు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేరు కూడా వినిపిస్తోంది. అయితే ఇక్కడ బొత్స సత్యనారాయణ నిర్ణయం పనిచేయనుంది.విశాఖపట్నం నుంచి మరోసారి పోటీ చేసేందుకు మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఆసక్తి చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన అసెంబ్లీకి పోటీ చేశారు. అయితే విశాఖ నుంచి మరోసారి బొత్స ఝాన్సీలక్ష్మి అయితే బాగుంటుందని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. మరోవైపు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పోటీ చేస్తే బాగుంటుందని వైసీపీ క్యాడర్ అంటుంది. కానీ అమర్నాథ్ మాత్రం తాను పోటీ చేయనని తేల్చి చెబుతున్నారు. తనకు విశాఖ నగరం పరిధిలో ఏదో ఒక అసెంబ్లీ స్థానం టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నారు.అనకాపల్లి నుంచి గత ఎన్నికల్లో పోటీ చేశారు బూడి ముత్యాల నాయుడు. మాడుగుల నియోజకవర్గం నుంచి గెలిచిన ఆయనను జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్ లోకి తీసుకున్నారు. డిప్యూటీ సీఎం పదవి కూడా ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా సీఎం రమేష్ రంగంలోకి దిగారు. దీంతో జగన్మోహన్ రెడ్డి బూడి ముత్యాల నాయుడు తో పోటీ చేయించారు. కానీ ఆయనకు ఓటమి తప్పలేదు.

మరోసారి ఎంపీగా పోటీ చేయాలని జగన్మోహన్ రెడ్డి సూచిస్తున్నారు. కానీ అందుకు ముత్యాల నాయుడు సుముఖంగా లేరు. తిరిగి మాడుగుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తానని చూస్తున్నారు. అయితే అరకులో మాత్రం మరోసారి డాక్టర్ తనుజారాణికి అవకాశం ఇవ్వనున్నారు. ఆమె కాకుంటే మాత్రం మాజీ ఎంపీ బొడ్డేటి మాధవికి అవకాశం కల్పిస్తారు. అయితే వైసీపీలో ఉన్న నేతలంతా అసెంబ్లీ వైపు మొగ్గు చూపుతున్నారే కానీ.. పార్లమెంట్ స్థానాలపై మాత్రం ఆసక్తి కనబరచడం లేదు.

# హరిద్వార్‌లోని గంగా ఘాట్‌లలో హిందువులకే

ఉత్తరాఖండ్, జనవరి 8,హరిద్వార్‌లోని 105 ఘాట్‌లలోకి హిందూయేతరుల ప్రవేశాన్ని నిషేధించాలని ఉత్తరాఖండ్‌లోని బీజేపీ ప్రభుత్వం యోచిస్తోంది. రిషికేశ్, హరిద్వార్‌లను 'సనాతన పవిత్ర నగర్'లుగా ప్రకటించే ప్రతిపాదన కూడా ఉంది. అయితే, 1916 నాటి ఒప్పందాన్ని పరిశీలిస్తూ, అర్ధ కుంభ్ మేళా నుంచే ఈ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఆధ్యాత్మిక గుర్తింపును కాపాడతామని తెలిపారు. అయితే, స్థానికులు మాత్రం దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇది మన మతం విధానం కాదని అంటున్నారు.రిషికేశ్, హరిద్వార్‌లను 'సనాతన పవిత్ర నగర్'లుగా ప్రకటించాలని కూడా పుష్కర్ సింగ్ ధామి ప్రభుత్వం భావిస్తోంది. 2027 జనవరి 14న మకర సంక్రాంతికి ప్రారంభం కానున్న అర్ధ కుంభ్ మేళా నుంచే ఈ ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.ఈ విషయంలో 1916లో భారతరత్న పండిట్ మదన్ మోహన్ మాలవ్యా, బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందం వివరాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. గంగా సభకు తొలి అధ్యక్షుడిగా మాలవ్యా వ్యవహరించారు. ఆ ఒప్పందం ప్రకారం.. గంగా నది ప్రవాహాన్ని నిరంతరాయంగా కొనసాగించడం, పుణ్యనగరం పవిత్రతను కాపాడటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా గంగా ఘాట్‌లలోకి హిందూయేతరుల ప్రవేశంపై ఆంక్షలు విధించారు. అంతేకాదు, రిషికేశ్, హరిద్వార్‌లలో హిందువులు కానివారు శాశ్వతంగా నివసించడానికి వీలులేదు. వారు కేవలం పని నిమిత్తం వచ్చి, తమ పనులు పూర్తయ్యాక తిరిగి వెళ్లిపోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసలు ఒప్పందంలోని నిబంధనలను పునరుద్ధరించాలని తీవ్రంగా పరిశీలిస్తోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

గంగా సభ అధ్యక్షుడు నితిన్ గౌతమ్ గతంలో మాట్లాడుతూ.. 'హరిద్వార్ పవిత్రతను కాపాడటానికి, మొత్తం కుంభ్ మేళా, హరిద్వార్ నగరాన్ని హిందువులు కానివారికి నిషేధిత ప్రాంతంగా ప్రకటించాలి. వారి ప్రవేశాన్ని నిషేధించాలి. హరిద్వార్, రిషికేశ్‌లలోని అన్ని నదీ తీరాలు వారికి ప్రవేశం ఉండకూడదు' అని అన్నారు. అయితే తాను విశ్వ హిందూ పరిషత్ (హరిద్వార్) మాజీ అధ్యక్షుడిగా ఆ డిమాండ్ చేశానని, గంగా సభలో దీనిపై ఎలాంటి తీర్మానం చేయలేదని చెప్పారు.రాజకీయ పార్టీలు కూడా ఈ విషయంపై స్పందించాయి. కాంగ్రెస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ శర్మ మాట్లాడుతూ.. "హిందూయేతరుల ప్రవేశం నిషేధాన్ని హరి-కి-పౌరి మాత్రమే పరిమితం చేయాలని కోరిన మదన్ మోహన్ మాలవ్యా కంటే బీజేపీ-ఆర్ఎస్ఎస్ పెద్ద హిందువులా? ఈ నిషేధాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం" అని అన్నారు. హరిద్వార్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సందీప్ గోయల్ మాట్లాడుతూ.. 'ఇది మా పార్టీ విధానం కాదు...' అని తెలిపారు.

# పాకిస్తాన్ లో కరువు ఛాయలు

న్యూఢిల్లీ జనవరి 8, గత ఏడాది ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరిగింది. 26 మంది పర్యాటకులు చనిపోయారు. దీంతో భారత ప్రభుత్వం సింధు జల ఒప్పందం రద్దు చేసింది. 1969లో జరిగిన ఈ ఒప్పందం నిలిపివేయడంతో మన దేశం నుంచి పాకిస్తాన్‌లోకి వెళ్లాల్సిన జలాలు ఆగిపోయాయి. అవసరం లేని సమయంలో వరదలు వస్తున్నాయి. తాజాగా ఒప్పందం నిలివేత ఎఫెక్ట్ పాకిస్తాన్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. చుక్క నీరు కూడా పాకిస్తాన్ దాటి వెళ్లడం లేదు. దీంతో దాయాది దేశంలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి.భారత్ పాక్‌పై ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రతీకారంగా ఈ చర్య తీసుకుంది. పాకిస్తాన్‌లో సింధు, జెహ్లం, చెనాబ్ నదులపై ఆధారపడిన వ్యవసాయం, రోజువారీ జీవనం కష్టమవుతోంది. డ్యామ్‌ల నిర్మాణం, నీటి నిల్వలు భారత్‌కు ప్రయోజనకరంగా మారాయి. ఇప్పటికే పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్తాన్‌లో తాజాగా జల సంక్షోభం తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.పాకిస్తాన్ మొత్తం వ్యవసాయంలో చాలా వరకు సింధు జలాలపై ఆధారపడి సాగుతోంది. నీటి నిలిపివేతతో 30 నుంచి 40 శాతం వ్యవసాయం తగ్గే అవకాశం ఉంది. ఆహార భద్రత దెబ్బతినే ప్రమాదం ఉంది. నదీ ప్రవాహ మార్పులు డెల్టా ప్రాంతాల్లో ఉప్పు పెరగడం, జీవవైవిధ్య నష్టానికి దారితీస్తాయి. ఈ నేపథ్యంలో పాక్ అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కోరవచ్చు. కానీ భారత్ దృఢంగా నిలబడుతుంది. ఒప్పందం పునరుద్ధరించే అవకాశాలు తక్కువ.

# రోడ్డు ప్రమాద బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించాలి

## -జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్
## -మంథనిలో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన రవాణా శాఖ



మంథని ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే ప్రజలు వీడియోలు తీయకుండా గాయపడ్డ బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలిస్తే వారు బ్రతికే అవకాశం మెండుగా ఉంటుందని జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు జనవరి 2026లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల నివారణకై మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,మండలంలోని ఎగ్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సులను జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థిని విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా ఎలా ఉండాలనే అంశంపై అధికారులు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు వారు డ్రైవింగ్ చేయవద్దని, రాష్ డ్రైవింగ్ చేయవద్దని హెల్మెట్ ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిరోజు 20 దాకా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని, చాలామంది ప్రమాదాల ద్వారా అంగవైకల్యం కలుగుతుందని తెలిపారు. అందుకే రవాణా శాఖ నియమ నిబంధనలను పాటించి సురక్షితంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత సమిష్టిగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఉష, పిఇటి రవి,హెడ్మాస్టర్లు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తమిళనాడు ఎన్నికల వేళ సినిమా ఫైట్
## జననాయగన్ , పరాశక్తి..

చెన్నై, జనవరి 8, (న్యూస్ పల్స్) తమిళనాడులో ఈసారి పొంగల్‌కు సినిమాలు మాత్రమే కాకుండా.. రాజకీయాలు కూడా బాగా హాట్ హాట్‌గా మారనున్నాయి. రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ నటిస్తున్న జననాయగన్ సినిమాకు పోటీగా.. డీఎంకేతో సంబంధం ఉన్న పరాశక్తి సినిమాలు.. ఇప్పుడు పొంగల్ బరిలో నిలిచాయి. అయితే ఈ రెండు సినిమాలకు సక్సెస్, కలెక్షన్ల గురించి మాత్రమే కాకుండా.. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముడిపడి ఉండటంతో.. సినీ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా.. రాజకీయ వర్గాలు, కార్యకర్తలు, తమిళ ప్రజలందరికీ ఇప్పుడు అంతా ఈ రెండు సినిమాలపైనే ఫోకస్ పెట్టారుతమిళనాడులో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ ఎన్నికల కోసం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలతోపాటు.. కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయ పార్టీలు కూడా బాగా దృష్టి పెట్టాయి. అధికారంలో ఉన్న ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీని గద్దె దించాలని అటు బీజేపీ, ఇటు కొత్తగా విజయ్ పెట్టిన తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ఎన్నికల్లో హోరాహోరీ పోరు తప్పదనే సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే అంతకంటే ముందు.. ఈసారి పొంగల్ (సంక్రాంతి) పండగకు తమిళ సినిమాల జోరు కొనసాగనుంది. అయితే ఈ పొంగల్ సినిమాలు కేవలం సినిమాలకు మాత్రమే పరిమితం కాకుండా.. రాజకీయాల్లో కీలక మలుపు తెచ్చే అవకాశాలు ఉన్నాయనే చర్చ ఇప్పుడు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల యుద్ధం ఈ పొంగల్‌కు బాక్సాఫీస్ వద్దే మొదలవుతోందని రాజకీయ, సినీ వర్గాలు చెబుతున్నాయి. టీవీకే పార్టీని పెట్టి రాజకీయ అరంగేట్రం చేసిన దళపతి విజయ్.. ఈసారి ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉన్న జన నాయగన్ చిత్రం.. తన కెరీర్‌లో 69వది కాగా.. ఇదే చివరిది అని ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా ఈనెల 9వ తేదీన థియేటర్లలోకి రానుంది. అవినీతి వ్యవస్థపై పోరాడే ఒక సామాన్య యువకుడి కథగా ఈ సినిమాను రూపొందించారు. 'నేను వస్తున్నాను.. వెనక్కి తగ్గేది లేదు' అనే డైలాగులు నేరుగా రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించినవే అని అభిమానులు భావిస్తున్నారు. ఈ జన నాయగన్ సినిమాకు హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.అయితే డీఎంకే నేపథ్యం కలిగి ఉన్న పరాశక్తి సినిమా ఈనెల 10వ తేదీన విడుదల కానుంది. పరాశక్తి సినిమాలో శివకార్తికేయన్ హీరోగా నటిస్తున్నారు. డీఎంకే స్టాలిన్ తండ్రి, తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి కుటుంబానికి చెందిన ఆకాష్ భాస్కరన్ ఈ పరాశక్తి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 1952లో కరుణానిధి రాసిన క్లాసిక్ చిత్రం పరాశక్తి పేరునే ఈ సినిమాకు పెట్టడం గమనార్హం. 1960లలో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. హిందీ రుద్దుడు అంశాన్ని ప్రధానంగా తీసుకుని డీఎంకే సిద్ధాంతాలను ప్రతిబింబించేలా ఈ సినిమాను రూపొందించారు. శివకార్తికేయన్, అథర్వ మురళి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. సుధా కొంగర డైరెక్టర్.రాజకీయ సందేశంతో జన నాయగన్ సినిమాను తెరకెక్కించగా.. డీఎంకే పార్టీ తన ద్రావిడ సిద్ధాంతాలతో పరాశక్తిని కౌంటర్‌గా బరిలోకి దించుతోంది. ఈ రెండు సినిమాల ఫలితం కేవలం వసూళ్లపైనే కాకుండా.. రాబోయే ఎన్నికల మూడ్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు.. ఈ రెండు సినిమాలు విడుదలకు ముందే.. దానికి సంబంధించిన ఫైటింగ్ మొదలైంది. ఈ సినిమా పోరు కేవలం థియేటర్లకే పరిమితం కాకుండా.. బయట కూడా ముదిరింది.మధురైలో జన నాయగన్ ట్రైలర్ ప్రదర్శన సమయంలో.. పరాశక్తి సినిమా పోస్టర్లను విజయ్ అభిమానులు చింపేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే పరాశక్తి ఆడియో లాంచ్ సమయంలో టీవీకే పార్టీ నినాదాలతో విజయ్ ఫ్యాన్స్ రచ్చ చేశారు. దీంతో సినిమాలు విడుదల కాకముందే ఇలాంటి పరిస్థితి ఉంటే.. అవి థియేటర్లలోకి వస్తే.. పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి ఈ పొంగల్ మాత్రం తమిళనాడులో సినిమాల కంటే పొలిటికల్ హీట్ పెంచుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# స్క్రాప్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ ముషీరాబాద్ పోలీసు పరిధిలోని భోలక్ పూర్ ప్రాంతంలోని స్క్రాప్ గోడౌన్లో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు.సమాచారం అందిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు ఉండటంతో మంటలు వేగంగా ఎగసిపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో గోడౌన్లో ఉన్న స్క్రాప్ పూర్తిగా దగ్ధమైంది. లక్షల రూపాయల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే అగ్ని ప్రమాదం వల్ల దట్టమైన పొగలు వ్యాపించాయి.

# కార్పొరేషన్ గా నల్గోండ

నల్గోండ, జనవరి 8, తెలంగాణ శాసనసభ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ, అభివృద్ధిలో భాగంగా జిల్లా కేంద్రమైన నల్లగొండను మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో నల్లగొండ పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారనుంది. నల్లగొండ పట్టణం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ఒక పట్టణాన్ని కార్పొరేషన్‌గా గుర్తించడానికి రూ. 20 కోట్ల వార్షిక ఆదాయం, 2 లక్షల జనాభా ప్రాతిపదికగా ఉంటుంది.అయితే నల్లగొండ పట్టణం ఇప్పటికే రూ. 40 కోట్ల వార్షిక ఆదాయంతో పాటు 2.5 లక్షల జనాభాను కలిగి ఉండటంతో అప్‌గ్రేడ్ ప్రక్రియ సులభతరమైంది. ఒకప్పుడు కేవలం రూ. 10 వేల బడ్జెట్‌తో ప్రారంభమైన ఈ పట్టణం.. నేడు రియల్ ఎస్టేట్, వాణిజ్య రంగాల్లో దూసుకుపోతోంది. కార్పొరేషన్‌గా మారడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధుల రాక పెరగడమే కాకుండా అధునాతన మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇదే సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోల్ గ్రామాన్ని కొత్త మండల కేంద్రంగా ప్రకటించాలని, అలాగే నకిరేకల్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది.మరోవైపు, తెలంగాణ శాసనమండలి కార్యకలాపాలు ముగిశాయి. స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ సవరణ బిల్లుతో పాటు మరో కీలక నిర్ణయానికి మండలి ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ సేవలను గౌరవిస్తూ.. ఆయన కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం కల్పించే బిల్లును డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా సభ్యులందరూ మద్దతు తెలిపారు. ఈ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ కవిత చేసిన చివరి ప్రసంగం ఆసక్తి రేకెత్తించింది. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె.. సభలో వీడ్కోలు ప్రసంగం చేశారు.

# టాప్ గేర్ లో రియల్ ఎస్టేట్

హైదరాబాద్, జనవరి 8, దేశంలోని 8 ప్రధాన నగరాల్లో చూస్తే హౌసింగ్ సేల్స్ (ఇళ్లు లేదా ఫ్లాట్ల విక్రయాలు) గతేడాది 3.48 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. ఇది అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే స్వల్పంగా ఒక శాతం తగ్గిందని చెప్పొచ్చు. అయితే ఇదే సమయంలో ఈ ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు సగటున 19 శాతం వరకు పెరిగినట్లు పేర్కొంది. బుధవారం రోజు వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ ఇండియా ఈ డేటా విడుదల చేసింది. ఇక్కడ ప్రధానంగా హోం లోన్ వడ్డీ రేట్లు తగ్గడం సహా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటం, ద్రవ్యోల్బణం తగ్గుతుండటం వంటివి హౌసింగ్ డిమాండ్‌ను స్థిరంగా ఉంచేందుకు దోహదం చేసినట్లు తెలిపింది. ఈ 8 ప్రధాన నగరాలు చూస్తే ఢిల్లీ- ఔఅఖీ, ముంబై, బెంగళూరు, పుణె, హైదరాబాద్, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా ఉన్నాయి.ఇక్కడ ప్రధాన నగరాల్లో హైదరాబాద్‌లోనే సేల్స్ కాస్త ఎక్కువగా పెరిగాయి. ఇక్కడ 2025 సంవత్సరంలో మొత్తం ఇళ్ల విక్రయాలు 4 శాతం పెరిగి 38,403 యూనిట్లకు చేరుకున్నాయి. ఇదే సమయంలో ఇళ్లు లేదా ఫ్లాట్స్ ధరలు కూడా 13 శాతం వరకు పెరిగి చదరపు అడుగుకు సగటు ధర రూ. 6,721 గా ఉంది. రెండో అర్ధభాగంలో అంటే జులై- డిసెంబర్ సమయంలో హౌసింగ్ సేల్స్ హైదరాబాద్ నగరంలో 19,355 గా ఉండగా.. ఇది అంతకుముందు సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 5 శాతం ఎక్కువ.కొత్త ఇళ్ల సప్లై విషయానికి వస్తే 2025లో హైదరాబాద్‌లో ఇది 40,737 యూనిట్లుగా ఉండగా.. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 7 శాతం తగ్గింది. ఇక 2025లో అన్‌సోల్డ్ ఇన్వెంటరీ అంటే అమ్ముడుపోని ఇళ్లు లేదా ఫ్లాట్ల సంఖ్య హైదరాబా?ద్‌లోనే 54,878 యూనిట్లుగా ఉండటం గమనార్హం. అంటే ఇక్కడ డిమాండ్‌కు మించి కొత్త ఇళ్ల సప్లై ఉండటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన, ఉద్యోగాల సృష్టిలో దూసుకెళ్తుండటం వల్ల రియల్ ఎస్టేట్ కూడా వృద్ధి చెందుతున్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్ తెలిపింది.ముంబైలో హౌసింగ్ సేల్స్ ఒక శాతం పెరిగి 97,188 యూనిట్లుగా ఉంది. ఇక్కడ సగటున ఇళ్ల ధరలు 7 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ. 8,856 గా ఉంది. బెంగళూరులో ఇళ్ల విక్రయాలు స్థిరంగా 55,373 యూనిట్లుగా ఉంది. ఇళ్ల ధరలు సగటున 12 శాతం వరకు పెరిగి చ.అడుగుకు రూ. 7,388 గా ఉంది. పుణె, ఢిల్లీ- ఔఅఖీ, కోల్‌కతాలోనూ ఇళ్ల అమ్మకాలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

# గులాబీకి వరుస చిక్కుముళ్లు

హైదరాబాద్, జనవరి 8, రాజకీయాలలో ముఖ్యంగా కుటుంబాలు నడిపే పార్టీలలో అంతర్గతంగా కుమ్ములాటలు చోటు చేసుకోవడం మనదేశంలో కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ లో సంజయ్ గాంధీ వ్యవహార శైలి ఈ దేశ ప్రజలకు సుపరిచితమే. తమిళనాడులో డీఎంకే, ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు.. అంతిమంగా అధికారం కోసం, అలవిమాలిన సంపాదన కోసం జరిగే పోరాటాలు ప్రాంతీయ కుటుంబ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెడతాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి భారత రాష్ట్ర సమితి కూడా చేరింది. 2014లో అధికారంలోకి వచ్చిన భారత రాష్ట్ర సమితి.. తెలంగాణలో వ్యవస్థలను ఎంత నాశనం చేయాలో అంత చేసింది. ప్రత్యర్థి పార్టీల ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనేసింది. ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకుంది. కాళేశ్వరం నుంచి మొదలు పెడితే గొర్రెల పంపిణీ వరకు ఇలా ప్రతి పథకంలోనూ అవినీతి జరిగిందని, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపించాయి. వాస్తవానికి ఇటువంటి కుంభకోణాలు పార్టీకి డ్యామేజ్ చేయడం ఒక ఎత్తు అయితే.. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కలిగించే డ్యామేజ్ మరొక ఎత్తు.వాస్తవానికి గులాబీ పార్టీలో ఈ స్థాయిలో అంతర్గతంగా కుమ్ములాటలు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. సాక్షాత్తు కెసిఆర్ కుమార్తె వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తారని.. తన తండ్రి పరిపాలనను ఉదాహరణలతో వివరిస్తూ విమర్శిస్తారని ఎవరూ అంచనా వేయలేదు. కాళేశ్వరం ప్రయోజనం నెరవేరలేదని, పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పండబెట్టారని, సామాజిక తెలంగాణ సహకారం కాలేదని ఇలా ప్రతి విషయంలోనూ కవిత విమర్శలు చేసుకుంటూ పోయారు. కొన్ని సందర్భాలలో లెక్కలతో సహా వివరించారు. ఒక రకంగా ఈ పనిని కాంగ్రెస్ చేయాల్సి ఉండేది. ఒక రకంగా బలమైన స్వరాన్ని వినిపించే ప్రయత్నం చేశారు కవిత.కవిత చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. కానీ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఏం చేశారు అనేది ఇక్కడ అసలైన ప్రశ్న. భారత రాష్ట్ర సమితి ఏర్పాటును వ్యతిరేకించానని చెప్పిన ఆమె.. పార్టీ ప్రారంభత్సవానికి ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు? 10 సంవత్సరాల కాలంలో తెలంగాణలో విధ్వంసం జరిగిందని చెబుతున్న ఆమె.. గతంలో బంగారు తెలంగాణ సాకారం అయిందని ఎందుకు చెబుతున్నట్టు.. లిక్కర్ కేసులో అడ్డంగా ఇరుక్కుపోయారు కాబట్టి.. కేసుల నుంచి తప్పించుకోవాలంటే ఆమె కెసిఆర్ కు వ్యతిరేకంగా వ్యవహరించాలి కాబట్టి.. అలానే చేస్తున్నారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి రాజకీయాల లక్ష్యాలకు అనుగుణంగా ఆమె నడుచుకుంటున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు.వాస్తవానికి తన పార్టీలో ఉన్నప్పుడు ప్రాధాన్యం దక్కలేదని పదేపదే ఆరోపిస్తున్న కవిత.. ఒకసారి ఎంపీ ఎలా అయ్యారు? మరోసారి ఎమ్మెల్సీ ఎలా అయ్యారు? సింగరేణిలో అధ్యక్షురాలిగా ఎలా ఉన్నారు? ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని గులాబి పార్టీ నేతలు అంటున్నారు. అధికారం దూరంగానే కెసిఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడటం సమంజసం కాదని ఆమెకు గుర్తుచేస్తున్నారు. మరోవైపు జాగృతి నేతలు స్పందిస్తున్న తీరు వేరే విధంగా ఉంది. కేటీఆర్ కూడా ఆమెకు ద్రోహం చేశారని.. కనీసం ఒక పని కూడా చేసుకునే అవకాశం కల్పించలేదని.. ఆమె భర్త ఫోన్ కూడా టాప్ చేశారని.. అలాంటప్పుడు ఆమె పార్టీలో ఎలా ఉంటారంటూ జాగృతి నేతలు చెబుతున్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో హరీష్ రావు అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డారని.. అందువల్లే కవిత ఆయన టార్గెట్ చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని జాగృతి నేతలు చెబుతున్నారు.. కవిత రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక ఆమెకు అడుగడుగునా అడ్డు పుల్లలు వేస్తున్నారని.. అందువల్లే కవిత ఈ స్థాయిలో స్పందిస్తున్నారని జాగృతి నేతలు అంటున్నారు.కవితకు, కెసిఆర్ కు మధ్యలో గ్యాప్ రావడానికి ప్రధాన కారణం హరీష్, సంతోష్ రావు అని జాగృతి నేతలు చెబుతున్నారు. అందువల్లే ఆమె ఆధారాలతో సహా విమర్శలు చేస్తున్నారని.. ఇందులో వ్యక్తిగత లక్ష్యాలు అంటూ ఏమీ లేవని జాగృతి నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అంతపురంలో జరిగే కుమ్ములాటలు రాజ్యానికి అసలు మంచివి కావు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు కూడా ఆ పార్టీకి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఇప్పటికే పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలు వచ్చాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వచ్చాయి. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలు కూడా గులాబీ పార్టీకి రాలేదు. అలాంటప్పుడు ఈ అంతర్గత కుమ్ములాటను ఏ స్థాయిలో కేసీఆర్ పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.

# ఉర్దూ వర్శిటీ విస్తరణకు సిద్ధం

హైదరాబాద్, జనవరి 8, గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం విస్తరణకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసుపై స్పందించింది. మణికొండ జాగీర్‌లోని 50 ఎకరాల భూమిలో భవిష్యత్ అవసరాల కోసం అకడమిక్ భవనాలు, హాస్టళ్లు నిర్మించనున్నట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. ఈ పనులకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధమవుతోందని, నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామని.. అందుకు రెండు నెలల సమయం గడువు ఇవ్వాలని సమాధానం ఇచ్చింది.గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ విస్తరణపై ముందడుగు పడింది.

వర్సిటీ క్యాంపస్ విస్తరణ, భవిష్యత్ అవసరాలపై యాజమాన్యం దృష్టి సారించింది. వర్సిటీకి కేటాయించిన భూములపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు వర్సిటీ సానుకూలంగా స్పందించింది. వర్సిటీకి కేటాయించిన భూముల్లో... మణికొండ జాగీర్ పరిధిలోని 50 ఎకరాల భూమిని ఎందుకు వెనక్కి తీసుకోకూడదో తెలపాలంటూ... రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కొన్ని రోజుల క్రితం షోకాజ్ నోటీసులు జారీ చేశారు.దీనిపై వర్సిటీ తాజాగా స్పందిస్తూ... ఆ స్థలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. పూర్తి స్థాయి నివేదికను సమర్పించేందుకు రెండు నెలల గడువు ఇవ్వాలని వర్సిటీ రిజిస్ట్రార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ షోకాజ్ నోటీసులపై 'మనూ' రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్కే ఇంతియాజ్ అహ్మద్ స్పందిస్తూ... జనవరి 1న లేఖ రాశారు. వర్సిటీ విస్తరణ కోసం కేటాయించిన ఆ 50 ఎకరాల భూమి ఖాళీగా లేదని... దాన్ని భవిష్యత్ విస్తరణ కోసం రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఈ స్థలంలో వర్సిటీకి అవసరమైన కొత్త అకడమిక్ భవనాలు, విద్యార్థుల కోసం హాస్టళ్లు, సిబ్బంది నివాస సముదాయాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు.ఈ స్థలంలో చేపట్టబోయే ప్రాజెక్టులకు సంబంధించి సీపీడబ్ల్యూడీ హైదరాబాద్ విభాగం 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక'ను సిద్ధం చేస్తోందని వివరించారు. ఆ నివేదిక రాగానే నిధుల మంజూరు కోసం కేంద్ర విద్యాశాఖ, హెఫా కు ప్రతిపాదనలు పంపుతామని లేఖలో పేర్కొన్నారు. అందుకే రెండు నెలల గడువు ఇవ్వాలని కోరారు.అసలేం జరిగిందంటే.. 1998లో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం కోసం అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం గండిపేట మండలంలోని మణికొండ జాగీర్ గ్రామంలో.. సర్వే నంబర్ 211, 212లో ఉన్న సుమారు 200 ఎకరాలను కేటాయించింది. అయితే, ఇందులో 50 ఎకరాలు ఇంకా ఖాళీగానే ఉంది. దీంతో నిబంధనల ప్రకారం వినియోగంలో లేని ఆ 50 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎందుకు వెనక్కి తీసుకోకూడదో తెలపాలని 2025, డిసెంబర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్.. రెవెన్యూ శాఖ తరఫున వర్సిటీకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.దీనిపై స్పందించిన వర్సిటీ.. తాము ఆ 50 ఎకరాల భూమిని వృథాగా ఉంచలేదని తెలిపింది. రాబోయే రోజుల్లో వర్సిటీ విస్తరణలో భాగంగా అక్కడ భారీ నిర్మాణాలు చేపట్టబోతున్నామని స్పష్టం చేసింది. వర్సిటీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తమ విజ్ఞప్తిని పరిశీలించాలని కోరింది.

# ఇరుసుమండ బ్లో అవుట్ ఘటన

## ఓఎన్జీసీ అధికారులపై

## ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆసహనం

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో జరిగిన ఓఎన్జీసీ బ్లో అవుట్ ఘటనపై రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ తీవ్రంగా స్పందించారు. ఓఎన్జీసీ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిక్షేపాలు వెలికి తీయడానికి ముందు స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. కోనసీమ ప్రజలకు తగిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా లక్కవరం ప్రాంతంలో స్థలం సిద్ధంగా ఉందని, అక్కడ 50 కోట్ల రూపాయల వ్యయంతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఓఎన్జీసీ నిర్మించి ఇవ్వాలని కోరారు. బ్లో అవుట్ ఘటన బుధవారం సాయంత్రానికి అదుపులోకి వచ్చిందని అధికారులు తెలిపారు.

ఈ ఘటన వల్ల కలిగిన నష్టపరిహారం, రోడ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చును అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం బావికి కేవలం 10 మీటర్ల దూరంలోనే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇరుసుమండ, గుబ్బలపాలెం, చింతలపాలెం, లక్కవరం గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే దేవవరప్రసాద్ ప్రత్యక్షంగా మాట్లాడారు. సోమవారం బ్లో అవుట్ జరిగిన సమయంలో ఉదయం 11:30 నుంచి 12:30 గంటల వరకు గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని, ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పరుగులు తీశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. మాకు చెప్పకుండా ఆయిల్ బావుల నుంచి నిక్షేపాలు వెలికి తీస్తే తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోనని స్పష్టం చేశారు. లక్కవరం ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం తప్పనిసరి అని మరోసారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓఎన్జీసీ డీడీ విక్రమ్ సక్సేనా మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని తెలిపారు.

# 20న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్, జనవరి 8, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. గతేడాది డిసెంబర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ).. ఇప్పుడు పట్టణ పోరుపై దృష్టి సారించింది. జనవరి 20వ తేదీ నాటికి రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో.. దానికి సంబంధించి ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ఖరారు చేసింది. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ జనవరి 12 అని తెలిపారు. అదే రోజున ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని మొదట ఆదేశించారు. టీ పోల్ యాప్‌లో, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను జనవరి 13వ తేదీన అప్‌లోడ్ చేయాలి. జనవరి 16వ తేదీన ఫోటోలతో కూడిన ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలను కూడా ఆరోజే వెల్లడిస్తారు. ఇక జనవరి 20వ తేదీన మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. 2019 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని.. బీఎల్‌వోల ద్వారా క్షేత్రస్థాయిలో వివరాల పరిశీలన జరుగుతోంది. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని సిద్ధం చేయాలని కలెక్టర్లను ఈసీ ఆదేశించింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయడానికి ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ అయ్యాయి. గురువారం రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించి, వారి సూచనలను తీసుకోనుంది.తుది ఓటర్ల జాబితాను ఆయా వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దీనివల్ల ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, బూత్ వివరాలు తెలుస్తాయని ఈసీ వెల్లడించింది. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలపైనా కలెక్టర్లకు ఈసీ దిశానిర్దేశం చేసింది. బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించి.. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని ఎన్నికల కమిషన్ సూచించింది.

గెలుపు గుర్రాలపై గురి

మున్సిపల్ ఎన్నికలపై అధికార పార్టీ ప్రత్యేక గురి పెట్టింది. పంచాయతీ ఎన్నికలలో వచ్చిన ఫలితాలను మున్సిపల్ ఎన్నికల్లో పునరావృతం కాకుండా అధికార పార్టీ ఆచితూచి అడుగులు వేస్తుంది.మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని స్థానాల ' పైచేయి' సాధించేలా క్షేత్రస్థాయి కసరత్తులు ముమ్మరం చేసింది. ఇప్పటికే పార్టీ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా మున్సిపాలిటీ వారిగా సర్వే చేయించి పార్టీ బలాలు, బలహీనతలు పై దృష్టి సారించింది.సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం పీసీసీ చీఫ్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించి...జిల్లా ఇన్చార్జి మంత్రులతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యేలు పార్టీ ఇంచార్జిల కు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా లో ఉన్న మున్సిపాలిటీలో అన్ని స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా ఎత్తుగడలు వేయాలని ఎక్కడ కూడా ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇవ్వొద్దు అంటూ అంతర్గతంగా నేతలకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల పై ప్రధాన రాజకీయ పార్టీలు సైతం కసరత్తు ముమ్మరం చేశాయి.మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. అసంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చతికిలపడినప్పటికీ స్థానిక పోరు బూలో బీఆర్ఎస్, బీజేపీ లు అనూహ్యంగా పుంజుకోవడం తో ఆ పార్టీ శ్రేణుల్లో కొంత ఆత్మస్థైర్యం నింపినట్ల య్యింది. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి పార్టీ లు సైతం ఎన్నికల కు సై అంటుంది. దీంతో ఆయా పార్టీ లు గెలుపు కోసం వ్యూహరచన చేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 15 మున్సిపాలిటీలు మూడు కార్పొరేషన్లు ఉండగా అందులో ఎనిమిది మున్సిపాలిటీలు మూడు కార్పొరేషన్లను ఇటీవల ప్రభుత్వం జిహెచ్ఎంసిలో విలీనం చేసింది. ప్రస్తుతం ఆమనగల్, షాద్నగర్, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్పల్లి మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు సన్నాహాలు చేస్తుండగా కొత్తూరు మున్సిపాలిటీ కి పాలకవర్గం గడువు తీరకపోవడం తో అక్కడ ఎన్నికలు మరింత సమయం పడుతుంది. మిగతా ఆరు మున్సిపల్ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి.గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల ను గెలుచుకొంది. రాష్టంలో అధికారం కోల్పోయి మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మళ్ళీ పురఎన్నికలో పట్టు నిలుపుకునేలా ఎత్తుగడలు వేస్తుంది. నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి పార్టీ నేతల్లో ఉత్సాహం నింపుతుంది. మున్సిపాలిటీ,వార్డుల వారిగా బస్తి బాట పేరుతో ప్రచారానికి సైతం దిగింది. వార్డుల వారిగా రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులను గెలుపు గుర్రాలను అధికారపాటికి దీటుగా నిలబెట్టేలా వ్యూహాలు సిద్ధం చేసే పనులు పార్టీ నేతలు నిమగ్నంగా అయ్యారు.పురపాలికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేలా వ్యూహాలకు పదును పెడుతోంది. ఈ మేరకు ఇప్పటికే రంగారెడ్డి జిల్లా లో ఆరు మున్సిపల్ పరిధిలో ఆయా పార్టీ అధ్యక్షులు ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్ల వారీగా పార్టీ పరిస్థితి, గెలుపు గుర్రాలపై కీలక నేతలతో చర్చిం చారు. గెలవడానికి ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని.. పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ కు దీటుగా అభ్యర్థులను రంగంలోకి దించేలా క్షేత్రస్థాయిలో గెలుపు గుర్రాలను జల్లెడ పట్టే బాధ్యతలను పలువురికి అప్పగించినట్లు సమాచారం.స్థానిక పోరు లో విజయం సాధించినా కానీ కాంగ్రెస్ లో కొంత అసంతృప్తి నెలకొంది. మెజార్టీ స్థానాలు సాధించలేకపోయామని నేతలు బహిరంగంగానే తమ లోపాలను బయట పెట్టుకున్నారు. సమన్వయంతో పార్టీలో ముందుకు వెళ్ళలేదని పంచాయతీలో వచ్చిన ఫలితాలను చూసి తమ తప్పులను ఒప్పుకుంటున్నారు. పంచాయతీ లో బీఆర్ఎస్ పుంజు కోవడం తో కాంగ్రెస్ నేతలను కొంత ఇరకాటంలో పడేసినట్లయ్యింది.స్థానిక పోరు లో బీఆర్ఎస్, బీజేపీ మద్దతుదారులు గెలవడా నికి ప్రధాన కారణం స్వపక్షంలోని రెబల్స్ అభ్యర్థులేనని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గుర్తించింది. సీఎం సైతం జిల్లా, నియోజకవర్గా ల వారిగా ఫలితాలను చూసి కొంత అసంతృప్తి వెళ్ళగక్కారు. నియోజకవర్గం ఫలితాలను చూసి అందుకు బాధ్యులపై చీవాట్లు పెట్టారు. ఈ నేపథ్యంలో పురపాలక పోరులో రెబల్స్ ప్రభావం లేకుండా ఆ పార్టీ ముఖ్య నేతలు ఆచితూచి వ్యవహరిస్తు న్నారు. ఇందులో భాగంగా ఆయా డివిజన్లు / వార్డుల వారీగా ఆశా వహులు,కౌన్సిలర్ అభ్య ర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరి స్తోంది. ప్రస్తుతం వ్యక్తిగత సమాచారం తో పాటు ఆయా వార్డుల్లో బలా బలాలు, సామాజిక వర్గాల వారిగా ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా అభ్యర్థులను ఖరారు ఖరారు చేసే పనులు ప్రస్తుతం నేతలు నిమగ్నం అయ్యా

# కేటీఆర్ టూర్ లో జగన్ జెండాలు

ఖమ్మం, జనవరి 8, రాజకీయాలలో ఇలా ఉండాలని ఉండదు. ఇలా ఉంటేనే బాగుంటుందని కూడా ఉండదు. రాజకీయాలలో ఎలాగైనా జరుగుతుంది. ఏదైనా జరుగుతుంది. దానికి ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కొన్ని సందర్భాలలో బద్ధ శత్రువులుగా ఉన్న కాంగ్రెస్, బిజెపి కలిసిపోతాయి. రాజకీయ లక్ష్యాల కోసం కలిసి పోటీ చేస్తాయి. ఇంతవరకు జాతీయస్థాయి రాజకీయ మొక్క చిత్రంలో ఇటువంటి సన్నివేశం చూడకపోయినప్పటికీ.. రాష్ట్ర స్థాయిలలో మాత్రం కాంగ్రెస్, బిజెపి ఒక ఒర లో ఇమిడిపోయిన దృశ్యాలు చాలానే కనిపించాయి.తెలంగాణలో ఇప్పుడు విభిన్నమైన రాజకీయ దృశ్యం కనిపిస్తోంది. బహుశా దీనిని చాలామంది ఊహించి ఉండరు. 2014లో, 2018 లో భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత సహజంగానే భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ ఏపీ రాజకీయాలలో వేలు పెట్టడం మొదలుపెట్టారు.అంతకుముందు చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి రిటర్న్ గిఫ్ట్ లో భాగంగా కేసీఆర్ ఈ దిశగా అడుగులు వేశారు. 2019లో ఏపీలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో విజయవంతం అయ్యారు.. చాలా సందర్భాలలో అలైబలై అన్నట్టుగా వ్యవహరించారు. మధ్య మధ్యలో ప్రగతి భవన్ కు పిలిపించడం.. తెలంగాణ సత్కారాలు అందించడం వంటివి జరిగిపోయాయి. 2023 ఎన్నికల్లో మాత్రం సెంటిమెంట్ రగిలించే క్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీదికి ఏపీ పోలీసులు వచ్చారు. అప్పట్లో ఈ సన్నివేశం కాస్త ఉద్విగ్నంగా మారినప్పటికీ.. గులాబీ పార్టీకి మాత్రం ఓట్లు తెప్పించే మంత్రంగా పనిచేయలేదు.ఇప్పుడిక అటు తెలంగాణలో.. ఇటు ఆంధ్రప్రదేశ్లో కెసిఆర్, జగన్ అధికారాన్ని కోల్పోయారు. అధికారాన్ని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలు ఎంతవరకు సఫలికృతం అవుతాయి తెలియదు కానీ.. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీకి వైసిపి బహిరంగంగా సపోర్ట్ తెలియజేస్తోంది. బుధవారం ఖమ్మంలో కేటీఆర్ పర్యటించినప్పుడు.. కూసుమంచి వద్ద స్వాగతం పలికే క్రమంలో గులాబీ పార్టీ జెండాలతో పాటు, వైసిపి జెండాలు కూడా కనిపించాయి. కొంతమంది జగన్, కేటీఆర్ ను కలిపి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.తెలంగాణ వాదంతో, తెలంగాణ సెంటిమెంట్తో అధికారంలోకి వచ్చిన భారత రాష్ట్ర సమితి.. తెలుగుదేశం పార్టీని, వైసీపీని, జనసేన ను ఆంధ్ర బూచిలుగా చూపించే ప్రయత్నం చేసింది. చివరికి ఆ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ 2018లో అధికారంలోకి వచ్చింది. ఇక ఉద్యమ సమయంలో అయితే జగన్ మీద కేసీఆర్, కేటీఆర్ ఏ స్థాయిలో విమర్శలు చేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.మానుకోటలో జగన్ పర్యటన సందర్భంగా రాళ్లు రువ్విన సంఘటన కూడా విధితమే. ఇన్ని జరిగిన తర్వాత కేవలం రాజకీయ ఆకాంక్షలతోనే గులాబీ పార్టీ అడుగులు వేయడం.. తన ఉద్యమస్మృతిని మర్చిపోవడం బాధాకరం. తన పర్యటనలో వైసీపీ జెండాలు కనిపించడం ద్వారా తెలంగాణ సమాజానికి కేటీఆర్ ఏం సమాధానం చెబుతారు? ఎలాంటి సంజాయిషీ ఇస్తారు? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.ఇటీవల బెంగళూరు నగరంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో జగన్, కేటీఆర్ పాల్గొన్నారు. వారిద్దరూ పక్కపక్కన కూర్చున్నారు.. ఈ కలయికను గులాబీ పార్టీ గొప్పగా చెప్పుకుంది. వైసిపి గట్టిగా ప్రచారం చేసుకుంది. దీనిని బట్టి అంతర్గతంగా ఏం జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తెలంగాణ వాదులు అంటున్నారు.

# టీడీపీ నేత దుగ్గిరాల ప్రభాకర్ కిడ్నాప్ కలకలం

గుడివాడలో టీడీపీ నాయకుడు దుగ్గిరాల ప్రభాకర్ కిడ్నాప్ ఉదంతం కలకలం రేపింది. బుధవారం అయన బైక్ పై మచిలీపట్నం వెళ్తుండగా దారి మధ్యలో దగ్గర ఆగంతకులు కిడ్నాప్ చేసారు. సాయంత్రం వరకు పొలాల్లో నిర్బంధించారు. బెదిరించి వదిలేయడంతో ప్రభాకర్ గుడివాడ ఆస్పత్రిలో చేరారు. అగంతకులు కొట్టారంటూ గాయాలను మీడియాకు చూపించారయన. గతంలో లిక్కర్ గుడౌన్ వ్యవహారం లో మాజీ మంత్రి కొడాలి నానితో బాధితుడికి విబేధాలున్నాయని సమాచారం. ప్రభుత్వం మారిన తర్వాత అధికారులకి పిర్యాదులు చేసాడు. జరిగిన విషయాన్ని మీడియాతో మాట్లాడడానికి ప్రభాకర్ కుటుంబ సభ్యులు నిరాకరించారు.

## వరంగల్ చౌరస్తాలో కత్తితో వివాహిత హల్చల్

వరంగల్ చౌరస్తాలో ఒక వివాహిత కత్తితో హల్ చల్ చేసింది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కత్తితో దాడికి ప్రయత్నం చేసింది. భర్త దుకాణం వద్దకు అకస్మాత్తుగా కత్తితో వచ్చి తనకు రావాల్సిన ఆస్తితో పాటు పిల్లలను తనకు ఇవ్వాలని హల్చల్ చేసింది. భార్య నుండి తప్పించుకునేందుకు తన జ్యువెలరీ షాపులో దాక్కొని భర్త డయల్ 100కి ఫోన్ చేసాడు. పోలీసులు వచ్చి యువతి చేతిలోని కత్తిని లాక్కున్నారు. దాంతో వివాహిత జ్యోత్స్న రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగింది. తన భర్త శ్రీకాంత్ అక్రమ సంబంధం పెట్టుకొని తనకు విడాకులు ఇస్తున్నాడని ఆరోపించింది. భర్త శ్రీకాంత్ విడాకుల కోసం కోర్టుకు వెళ్లాడు. పోలీసులు వివాహితకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసారు.

# నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం




ప్రవాస భారతీయుల దినోత్సవం భారతదేశ అభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9 న ఏటా జరిగే వేడుక రోజు. భారత ప్రభుత్వం ఎల్.ఎం. సింఘ్వీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ దయాస్పోరాపై ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ఎల్సి) సిఫార్సుల ప్రకారం ప్రవాసీ భారతీయ దివస్‌ను జరుపుకోవాలనే నిర్ణయం తీసుకోబడింది . అప్పటి భారత ప్రధానమంత్రి శఅటల్ బిహారీ వాజ్‌పేయి జనవరి 8, 2002న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో కమిటీ నివేదిక స్వీకరించి, జనవరి 9, 2002న “ప్రవాసీ భారతీయ దివస్” (పిబిడి) ప్రకటన చేశారు. జనవరి 9,1915లో మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చినందుకు గుర్తుగా ఈ రోజును ప్రవాస భారతీయుల దినోత్సవముగాఎంపిక చేశారు. 2003 లో స్థాపించబడి, ఇది భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య , భారత పరిశ్రమల సమాఖ్య మరియు నార్త్ ఈస్టర్న్ రీజియన్ యొక్క అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేత స్పాన్సర్ చేయబడింది. ఒక వేడుక కార్యక్రమం ఒక భారతీయ నగరంలో ప్రతి సంవత్సరం 7-9 జనవరి న జరుగుతుంది: ఇండియన్ ప్రవాసల సంబంధించిన సమస్యల నివరణ మరియు ప్రవాసీ భారతీయ సన్మాన పురస్కారలు అందించబడుతున్నాయి. 2013 లో, 11 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 7-9 జనవరి కొచ్చిలో జరిగింది . మారిషస్ అధ్యక్షుడు, రాజ్కేశ్వార్ పుర్రీగ్ అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవహరించాడు. 2014 లో, ప్రవాస భారతీయుల దినోత్సవము న్యూఢిల్లీలో జరిగింది, 51 దేశాల నుండి 1,500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ఇచ్చారు. 12 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2014 జనవరి 7-9 న న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగింది. 13వ ప్రవాస భారతీయుల దినోత్సవము గుజరాత్లోని గాంధీనగర్లోని మహాత్మా మందిర్ వద్ద జనవరి 7-9, 2015 న జరిగింది. 14 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2016 7-9 జనవరిలో న్యూఢిల్లీలో జరిగింది. 15 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2017 7-9 జనవరిలో కర్ణాటకలోని బెంగళూరులో జరిగింది. ప్రాంతీయ ప్రవాస భారతీయుల దినోత్సవము 2018 6-7 జనవరి 6-8 న సింగపూర్, మరీనా బే సాండ్స్లో జరిగింది. 16వ ప్రవాసీ భారతీయ దివస్ 2019 జనవరి 21?23 తేదీలలో భారతదేశంలోని వారణాసిలో జరిగింది. మారిషన్ ప్రధాన మంత్రి ప్రవింద్జుగ్నౌత్గౌరవ అతిథిగా వచ్చారు. 17వ ప్రవాసీ భారతీయ దివస్ ఇండోర్‌లో 8-10 జనవరి 2023 వరకు జరిగింది. 18వ ప్రవాసీ భారతీయ దివస్ భువనేశ్వర్‌లో 8-10 జనవరి 2025 వరకు జరిగింది. భారత దేశ అభివృద్ధి మరియు వృద్ధికి దోహదపడేందుకు, వారి సమస్యలను సరిదిద్దడానికి, ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలను వారికి పరిచయం చేయడానికి, నిర్దిష్ట ప్రాంతాలలోని భారతీయ ప్రవాసులతో అనుసంధానం అవ్వడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ భారతదేశం వెలుపల ప్రాంతీయ ప్రవాసీ భారతీయ దివస్ లను ఏర్పాటు చేస్తుంది.

# సీఎం, మంత్రికి కృష్ణ జలాల పై అవగాహన లేదు తలసాని



సికింద్రాబాద్.. కృష్ణా జలాల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కు అవగాహన లేదనే విషయం స్పష్టమైందని సనత్ నగర్ ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలుగుదేశం నాయకులే రేవంత్ రెడ్డి చెప్పిన మాటలన్నీ అబద్ధమని చెప్పడంతో వీళ్ళ అవగాహన రాహిత్యం బట్టబయలైందని తెలిపారు. కృష్ణా జిల్లాల విషయంలో హరీష్ రావు పి పి టి ద్వారా ప్రజలకు స్పష్టత ఇచ్చారని వెల్లడించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ చేయాల్సిందేనని మాజీ మంత్రి తలసాని డిమాండ్ చేశారు. చారిత్రక నేపథ్యం ఉన్న సికింద్రాబాద్ పేరు కనుమరుగు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని అన్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని బంద్ లు, రాస్తారోకోలు, రైలు రోకోలు చేసి సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం కలిసి వచ్చే అన్ని పార్టీ లను కలుపుకొని ఈనెల 11న సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజన తప్పుల తడకగా చేశారని దుయ్యబట్టారు. ఈనెల 17న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మంజు థియేటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని సికింద్రాబాద్ ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## నివేతా పెతురాజ్ సందడి

భాగ్యనగరంలో సినీనటి నివేతా పెతురాజ్ సందడి చేశారు . హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వి-కేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సంస్థ ప్రతినిధులతో కలిసి ఆమె ప్రారంభించారు. దేశంలోనే తొలి ‘సింగిల్-డే ఫేషియల్ ఆర్కిటెక్చర్’ సెంటర్ గా వీ కేర్ సెంటర్ నిలుస్తుందని సంస్థ వ్యవస్థాపకులు కరోలిన్ ప్రభా తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యక్తిగత స్కిన్ కేర్ సేవలను అందించడమే లక్ష్యంగా ఈ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఒకే రోజు ఏడు అత్యాధునిక లేజర్ టెక్నాలజీలను త్రీ-డైమెన్షనల్ స్కిన్ ఆర్కిటెక్చర్ విధానంలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు

## రాజాసాబ్ సినిమా టికెట్ ధరలు భారీగా పెంపు

హైదరాబాద్ ప్రభాస్ నటించిన రాజాసాబ్ సినిమా జనవరి 8న ప్రీమియర్ షో వేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 1,000గా సినిమా నిర్మాతలు నిర్ణయించారు. సాయంత్రం 6 నుంచి 12 గం. లోపు స్పెషల్ షో వేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు. సింగిల్ స్క్రీన్స్: రూ. 150, మల్టీప్లెక్స్: రూ. 200 పెంచుకోవడానికి అనుమతి ఇచ్చారు.

## బందర్ లో హెల్మెట్ సా అవగాహనా ర్యాలీ

మచిలీపట్నం రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మచిలీపట్నం లో హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఎక్కువగా హై వే లు ఉన్నాయి. హై వే పై ప్రమాదల నివారణకు హెల్మెట్ పై నగరంలో అవగాహన ర్యాలీ చేపట్టామని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ప్రజలు హెల్మెట్ లేకపోవడం వలన మరణించడం జరుగుతుంది. హెల్మెట్ ధరించడం వలన ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడగలం. ప్రతి ఒక్కరు తమ కుటుంబలను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. రోడ్డు ప్రమాదాల పై ప్రజలకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నగరంలోని పశు యజమానులు కూడా వారి పశువులను రోడ్ల పై సంచరించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## బంజారాహిల్స్ ఉదయ్‌నగర్‌లో కూలిన పురాతన నాలా శ్లాబ్ నాలాలో పడిపోయిన మినీ ఇసుక లారీ

హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్?11 పరిధిలోని ఉదయ్‌నగర్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. లోడుతో వెళ్తున్న మినీ ఇసుక లారీ అకస్మాత్తుగా రోడ్డు కుంగిపోవడంతో కింద ఉన్న నాలాలోకి పడిపోయింది. పైకి సాధారణ రోడ్డులా కనిపించిన ఈ ప్రాంతం వాస్తవానికి ఎప్పుడో నిర్మించిన పురాతన నాలా శ్లాబ్‌గా స్థానికులు చెబుతున్నారు. ఇన్నేళ్లుగా వానలకు తడిసి, ఎండలకు ఎండిపోవడంతో నాలా శ్లాబ్ పూర్తిగా బలహీనమైంది. ఆపై భారీ బరువుతో వచ్చిన మినీ లారీ కారణంగా శ్లాబ్ ఒక్కసారిగా కూలిపోయి ప్రమాదం జరిగింది. లారీ ఎడమ భాగం నాలాలోకి కూరుకుపోవడంతో అందులో ఉన్న డ్రైవర్ ఇరుక్కుపోయాడు. పెద్ద శబ్దంతో మినీ లారీ పడిపోవడంతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కష్టపడి డ్రైవర్ ను బయటకు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి అధికారులు, బంజారాహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో, ఇసుక లారీ సిబ్బంది ముందుకు వెళ్లే క్రమంలోనే ప్రమాదంలో చిక్కుకున్నట్లు గుర్తించారు. ఈ మార్గంలో రోజూ పది వరకు భారీ లారీలు రాకపోకలు సాగిస్తుండగా, స్థానికులు కూడా తమ వాహనాలతో ఇదే దారిని వినియోగిస్తున్నారు. అయితే రహదారి కింద నాలా ఉన్న విషయమే తమకు తెలియదని స్థానికులు తెలిపారు. ఇదిలా ఉండగా, నాలాలో పడిపోయిన మినీ లారీని బయటకు తీసే పనిలో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## బిఎం బిర్లా సైన్స్ సమాజం కోసం పనిచేయడమే లక్ష్యంగా కృషిచేస్తుంది మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్ జనవరి 8 బిఎం బిర్లా సైన్స్ సమాజం కోసం ఆలోచించడం.. పనిచేయడమే లక్ష్యంగా కృషిచేస్తుందని మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు పత్రికారంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని కొనియాడారు. బిఎం బిర్లా సైన్స్ సెంటర్లో ల్యాబ్ టూ సొసైటీ రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ బిన్ బిల్డింగ్ వీబీ-20 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాస్త్రీయ అంశాలకు ప్రముఖ స్థానం కల్పిస్తున్నారని, తెలుగు పాఠకులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని రామోజీరావు తాపత్రయపడ్డారని తెలియజేశారు. శాస్త్రవిజ్ఞానాన్ని నాలుగు గోడల మధ్య ఆగిపోకూడదని.. ప్రజలకు చేరాలని అన్నారు. శాస్త్రవిజ్ఞానం ప్రజల ముంగిట చేరాలని.. ఆదరణ, అవగాహన పెరగాలని.. సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఉత్సుకతను పెంచాలని సూచించారు. శాస్త్రీయ జ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చేరవేయాలని, సమాజంలో శాస్త్ర సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించడం మరింత అవసరమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. క్లిష్టమైన సైన్స్ అంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా బిఎం బిర్లా సైన్స్ సెంటర్లో జ్ఞాననేత్రం శీర్షికను ప్రచురిస్తున్నారని కొనియాడారు. సైన్స్ పట్ల ఎంత ఆదరణ పెంచగలిగితే.. సైన్స్ లో దేశం అంత ముందుంటుందని, మానవ జీవన నాణ్యత పెంచడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర కీలకమని అన్నారు. ఎంఎస్. స్వామినాథన్ కృషి వల్లే ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించిందని, హరిత విప్లవం వల్ల వ్యవసాయరంగంలో కీలక పురోగతి సాధించామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని మనకు బదిలీ చేసేందుకు పాశ్చాత్య దేశాలు నిరాకరించాయని, స్వదేశీ పరిజ్ఞానంతోనే తక్కువ ఖర్చుతో కలాం, విక్రమ్ సారాభాయ్ ఉపగ్రహాలు, క్షిపణులు తయారు చేశారని ప్రశంసించారు. ప్రస్తుతం ఉపగ్రహాలు, క్షిపణులు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకుందని కొనియాడారు. శాస్త్ర విజ్ఞానంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉండాలనేది మన లక్ష్యం కావాలని, ఒకప్పుడు భారత్ విశ్వగురుగా ఉండేదని.. జ్ఞానం సంపాదించుకునేందుకు విదేశాల నుంచి వచ్చేవారని అన్నారు. విదేశాల నుంచి నలంద, తక్షశిల, విక్రమశిల వర్సిటీలకు వచ్చేవారని, కొంతమంది దురాక్రమణ వల్ల ప్రముఖ విశ్వవిద్యాలయాలు నాశనమయ్యాయని వెంకయ్యనాయుడు తెలియజేశారు.

# నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రిని వేగంగా పూర్తి చేయాలి

### - టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్

తిరుపతి, జనవరి 08 అలిపిరి సమీపంలో నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్నివేగంగా పూర్తి చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంను, నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని శ్రీ పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, నూతన ఆసుపత్రి భవనం పూర్తి అయ్యే సమయానికి భవనానికి అవసరమయ్యే మానవ వనరులు, ఆపరేషన్ యంత్రాలు, ఫర్నీచర్, విద్యుత్ , తదితర మౌళిక సదుపాయాలను ముందస్తుగా సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మిస్తున్న జీ + 6 నూతన ఆసుపత్రి భవనంలో వైద్య సేవలు, పరిపాలన కోసం ఒక్కొక్క ఫ్లోర్ లో ఏ ఏ అంతస్తును ఉపయోగిస్తున్నారని, ప్రతి ఫ్లోర్ ను పరిశీలించారు. 6వ ఫ్లోర్ లో పూర్తిగా ఆపరేషన్ ల కోసం వినియోగించనున్నట్లు, 7వ ఫ్లోర్ కేవలం హెలిపాడ్ కోసం ఉపయోగించనున్నట్లు వైద్యులు డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి వివరించారు. ఆసుపత్రిలో అక్కడక్కడా భక్తిభావం, మనోధైర్యాన్ని రోగులకు, వారి సంరక్షకులకు నింపేలా ఆసుపత్రి గోడలకు దేవతామూర్తుల చిత్రాలను అమర్చాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా నూతన ఆసుపత్రిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంను టిటిడి ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య సేవ, ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ ల ద్వారా రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో టిటిడి ఈవో మాట్లాడి ఆన్ లైన్ నమోదు, తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ముందుగా ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అటు తర్వాత గుండె సంబంధ శస్త్ర చికిత్సలు చేసుకున్న అనంతపురం, ప్రొద్దుటూరు, చిత్తూరు, కాకినాడ, తెనాలి, రాయచోటి, కర్నూలు తదితర ప్రాంతాలకు చెందిన చిన్నారులు, వారి సంరక్షకులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయి, ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయా, ఉచితంగా మందులు అందిస్తున్నారా తదితర అంశాలను పిల్లల సంరక్షకులను అడిగి తెలుసుకున్నారు. శ్రీపద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి అందిస్తున్న వైద్యసేవలపై చిన్నపిల్లల సంరక్షకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలుకు చెందిన భరత్ కు గుండె మార్పిడి చికిత్స చేసినట్లు ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ ఎన్. శ్రీనాథ్ రెడ్డి టిటిడి ఈవోకు వివరించారు. ఇప్పటి వరకు 4,950 మందికి గుండె శస్త్ర చికిత్సలు, 23 గుండె మార్పిడి చికిత్సలు నిర్వహించినట్లు వైద్యులు వివరించారు. అనంతరం ఐసియూ - 1లోని నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గుండెకు ఉన్న రంధ్రాలను సరిచేసే క్యాత్ ల్యాబ్ మిషన్ ను, ఐసియూ -2లోని ఐసోలేషన్ గదిని, ఐసియూ - 3, జనరల్ వార్డులలో చికిత్స పొందిన చిన్నారులను పరిశీలించారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలం అందిస్తున్న సేవలను పిల్లల సంరక్షకులతో మాట్లాడారు. కడపకు చెందిన 3 నెలల చిన్నారి కిషోర్ కు మంచి రక్తం, చెడు రక్తం గుండెలో వేర్వేరుగా వెళ్లాల్సి ఉండగా, ఒకేచోట కలుస్తుండడంతో శస్త్ర చికిత్స చేసి మంచి రక్తం, చెడు రక్తం వేర్వేరుగా వెళ్లేలా వైద్యం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఈ టి వి సత్యనారాయణ, ఎస్ఈ వేంకటేశ్వర్లు, మనోహరం, చిన్న పిల్లల గుండె చికిత్సల ఆసుపత్రి ఆర్.ఎం.వో డా. భరత్, వైద్యులు, తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ లో బీజేపీ ఛీఫ్ రామచంద్రరావు పర్యటన

వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు కు ఘన స్వాగతం లభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో పర్యటించడం తనకు ఎంతో గర్వకారణమని రాంచందర్ రావు తెలిపారు. వరంగల్కు భారతీయ జనతా పార్టీకి ఒక ప్రత్యేకమైన భావోద్వేగ అనుబంధం ఉందని ఆయన గుర్తుచేశారు. 1984లో భారతీయ జనతా పార్టీకి లోక్సభలో కేవలం ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్న కష్టకాలంలో, ఆ రెండు సీట్లలో ఒకటి వరంగల్ జిల్లాకు చెందిన జంగారెడ్డి విజయంగా నిలిచిందని ఎన్. రాంచందర్ రావు గుర్తు చేశారు. అటువంటి కీలక సమయంలో కూడా పార్టీకి అండగా నిలిచిన చారిత్రక నేల వరంగల్ అని అన్నారు. అలాంటి వరంగల్ భూమిపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కాషాయ జెండాలతో, జై బిజెపి నినాదాలతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో రాంచందర్ రావు పాల్గొన్నారు.

ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు చూపించిన ఉత్సాహం, అచంచలమైన నిబద్ధత తనకు మరింత ప్రేరణనిచ్చిందని తెలిపారు. వరంగల్ బిజెపి కుటుంబ సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

తరువాత ఆయన భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం గొప్ప ఆధ్యాత్మిక శక్తిని అందించిందని, పార్టీ ప్రయాణానికి ఇది ఒక ఆశీర్వాదంలా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణలో బారతీయ జనతా పార్టీ ప్రయాణం మరింత వేగంగా, బలంగా సాగాలని ఆకాంక్షించారు. మాతృభూమికి మరింత గొప్పగా సేవ చేయడానికి బిజెపి కార్యకర్తలందరికీ శక్తి, ధైర్యం, జ్ఞానం ప్రసాదించాలని భద్రకాళి అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఇనగలూరు, సుబ్బానాయుడు కండ్రిగలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

### -వైద్యాధికారి డాక్టర్ ఎం.సుధీర్ కుమార్

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు పిహెచ్సీ పరిధిలో గల ఇనగలూరు, సుబ్బానాయుడు కండ్రిగ గ్రామాల్లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ ఎం.సుధీర్ కుమార్ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి. ప్రత్యూష, డాక్టర్ ఎం. లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా..రాహుల్ రాజ్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, నందిని, సూపర్వైజర్ ఆదిలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ మధుమోహన్, ఎంఎల్ హెచ్ పి ఓజశ్విని, ఏఎన్ఎంలు జ్యోతి, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలను పాటించాలి

ఎన్టిఆర్ జిల్లా కంచికచర్ల రహదారి నిబంధనలను పాటించడం ద్వారా విలువైన ప్రాణలను కాపాడుకోవచ్చని నందిగామ ఎసిపి తిలక్ అన్నారు,రోడ్డు బద్రత మహోత్సో వాలలో బాగంగా కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎసిపి తిలక్ పాల్గొన్నారు. స్వయంగా వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు భద్రత గురించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన దారులుతప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవలన్నారు

# విన్నూతంగా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్..

**చంద్రగిరి నియోజకవర్గం సంబంధించిన రెవెన్యూ క్లినిక్ ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**

**రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన  అర్జీలను సీరియస్ గా తీసుకోవాలి**

**రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను సంబంధిత రెవెన్యూ అధికారులు వేగవంతంగా పరిష్కారం చూపాలి :**


**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**




తిరుపతి, జనవరి 8 :  భూ సమస్యల పరిష్కార దిశగా..  రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ కు శ్రీకారం చుట్టిందని, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన ప్రతి అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వరమే రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలని  జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఏర్పాటు చేసిన చంద్రగిరి నియోజకవర్గ పరిధి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, జిల్లా కలెక్టర్ నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, రోజ్మండ్, తహశీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆస్పత్రులు ఉన్నట్టే . . భూముల సమస్య పరిష్కారానికి కూడా రెవెన్యూ క్లినిక్ పేరుతో సరికొత్త వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో గత 18 నెలల కాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 38 వేల అర్జీలు ప్రజా సమస్యల పరిష్కారానికి  అందాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అర్జీదారుడు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, పరిష్కరించగలిగిన సమస్యలను నిర్దేశిత కాలం లోపు పరిష్కరించాలని తెలిపారు. పరిష్కరించలేని అర్జీలకు సంబంధించి కారణాలను అర్జీదారులకు వివరంగా తెలపాలన్నారు. రెవెన్యూ క్లినిక్ కు ఒకసారి అర్జీ అందితే, పరిష్కరించగలిన అర్జీని పరిష్కరించాలని, సిబ్బంది పరిష్కరించకపోవడం కారణంగా మరోసారి రెవెన్యూ క్లినిక్ కు అదే అర్జీ వస్తే సదరు సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రీసర్వే, ఇతర కారణాలు,  క్షేత్రస్థాయిలో సరైన అవగాహన లేకపోవడం వలన అర్జీదారుల భూ సమస్యల పరిష్కారానికి చాలా సమయం పడుతుందని అన్నారు. జిల్లాలో చంద్రగిరి,  శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో అత్యధిక శాతం రెవెన్యూ సంబంధించిన అర్జీలు రావడం జరుగుతుందని తెలిపారు. రీసర్వే, పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత స్థాయిలో మానిటరింగ్ చేసి, జాప్యంగా చేయకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. రెవెన్యూ క్లినిక్ కు వచ్చిన రైతులను (అర్జీదారులు)  యొక్క భూ సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలం కు సంబంధించిన భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారుల అర్జీలను ఏ సమయం వరకు వారికి ఎలా పరిష్కరిస్తారో తెలియజేయాలని తెలిపారు. రెవెన్యూ క్లినిక్ లో ప్రతి మండలానికి సంబంధించిన రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి రెవెన్యూ క్లినిక్ లో వచ్చే ఆర్జీలను స్వయంగా పరిశీలిస్తూ..  ఎలా పరిష్కరించాలి అనే విషయాలపై  వివరంగా వివరిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ  క్లినిక్ కార్యక్రమంలో ప్రత్యేక డెస్క్ లు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయం సేవ పోర్టల్ కౌంటర్ ఆన్లైన్ సర్వీస్, అర్జీల స్వీకరణ జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.. తదుపరి జిల్లా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.. ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ సంబంధించిన అన్ని మండలాల తాసిల్దారులు, ఆర్ ఐ లు, వీఆర్వోలు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో వేడుకగా 129వ స్నాతకోత్సవం





తిరుమల, 2026 జనవరి 08 తిరుమలలోని ధర్మగిరిలో 141 ఏళ్ల చరిత్ర కలిగిన వేద విజ్ఞాన పీఠం 129వ స్నాతకోత్సవం గురువారం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్  కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని మాట్లాడుతూ వేద విజ్ఞాన పీఠంలోని 146 విద్యార్థులను వేద, ఆగమ, స్మార్త పండితులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పట్టాలు పొందిన స్నాతకులు విద్యార్థిగా నేర్చుకున్న జ్ఞానంతో గురువుగా మారిన తర్వాత మంచి విద్యార్థులను తయారు చేయాలని ఆకాంక్షించారు. దేనికైనా అంతం ఉంటుంది కానీ విద్యకు అంతం ఉండదని తెలియజేశారు. అనంతరం వేద విద్య పూర్తి చేసుకున్న 146 మంది స్నాతకులకు పట్టాలతో పాటు శ్రీవారి వెండి డాలర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పండితులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వద్దు వద్దు చైనీస్ మాంజా...!

**ప్రాణాంతక చైనీస్ మాంజాను బహిష్కరించండి..!!!.....**

**చైనీస్ మాంజాపై హైదరాబాద్ పోలీసుల కొరడా**

**– రూ. 1.24 కోట్ల విలువైన నిషేధిత మాంజా స్వాధీనం**



సంక్రాంతి పండుగ వేళ పర్యావరణానికి, పక్షులకు హాని కలిగించే నిషేధిత చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయాలను అరికట్టేందుకు హైదరాబాద్ నగర పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. నగర కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పెద్ద ఎత్తున నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజాపై ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో  హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. “సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ, ఆనందాల హేళ. అయితే, మన సంతోషం మరొకరి ప్రాణానికి ముప్పుగా పరిణమించకూడదు. పర్యావరణానికి, మనుషుల ప్రాణాలకు హాని కలిగించే ‘చైనీస్ మాంజా’పై ప్రభుత్వం సంపూర్ణ నిషేధం విధించింది. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొందరు గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్నారు. నగరంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదు. నిబంధనలు అతిక్రమిస్తే తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తాం,” అని హెచ్చరించారు. దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేయడంతో వ్యాపారులు ఆన్‌లైన్ బాట పట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా సాగే క్రయవిక్రయాలపై 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఆన్‌లైన్‌లో మాంజా కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, గాజు పెంకులు, మెటాలిక్ కోటింగ్ ఉండే ఈ మాంజా వల్ల పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సంప్రదాయ నూలు దారాలనే ప్రోత్సహించాలని కోరారు. ఎవరైనా మాంజా విక్రయిస్తే ‘డయల్ 100’ లేదా వాట్సాప్ నెంబర్ 94906 16555 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఏలూరు కోర్టుకు బాంబు బెదిరింపు

ఏలూరు జిల్లా కోర్టులో బాంబు ఉందని గుర్తు తెలియని వ్యక్తి కోర్టు ఏవో కు మెయిల్ ద్వారా బెదిరింపులు పంపించాడు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ రెండు బాంబు స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి జిల్లా కోర్టులో తనిఖీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి కోర్టులో ఉన్న న్యాయమూర్తులను కోర్టుకు వచ్చిన వారిని బయటకు తరలించారు.

# సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం కుట్ర

**మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



హైదరాబాద్ జనవరి 8 ;సికింద్రాబాద్‌కు ఓ చరిత్ర ఉంది. సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ విషయమై తలసాని మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన లీ ప్యాలెస్‌లో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీరోడ్ లోని గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ అంటే లష్కర్ బోనాలు, రాష్ట్రపతి విడిది, డిఫెన్స్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆర్ట్స్ కాలేజీ, మహబూబ్ కాలేజ్. చరిత్ర ఉన్నప్పటి నుంచి జంట నగరాలు.. అంటే ట్యాంక్ బండ్ అటువైపు హైదరాబాద్– ఇటువైపు సికింద్రాబాద్. కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి గ్రామం, సైబరాబాద్ గ్రామం, శంషాబాద్ గ్రామం.. అవి గ్రామాలు కాలక్రమేణా విస్తరించబడ్డాయి. కానీ చరిత్ర ఉన్నట్వంటి సికింద్రాబాద్ పేరు మార్చి మూడు కార్పోరేషన్లుగా.. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి చేయడమంటే సికింద్రాబాద్ చరిత్ర మార్చేసే ప్రయత్నం. ఆ రోజుల్లో డిఫెన్స్ ఇక్కడికొచ్చినప్పుడు వాళ్ల ఒప్పందం ప్రకారం 1809లో సికింద్రాబాద్ ఏర్పడింది. ఎప్పుడు చూసినా నార్త్ జోన్ ఏరియా సికింద్రాబాద్ ప్రాంతమంతా ప్రశాంతమైన వాతావరణం కనిపిస్తుంది. అన్ని మతాలు కలిసి సమానంగా చూడబడే సికింద్రాబాద్ ప్రాంతాన్ని రాచరిక పాలన కొనసాగిస్తా.. ఏదో నా రాజ్యం ఉన్నది నా ఇష్టం ఉన్నట్టు చేసుకుంటా అనుకోవడం సాగవని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనే విషయాన్ని మరిచి రాచరిక పాలన సాగిస్తామంటే ఊరుకునేది లేదని తలసాని హెచ్చరించారు. గ్రామం నుండి క్రమక్రమంగా విస్తరించిన ప్రాంతం మల్కాజిగిరి. సికింద్రాబాద్‌కు ఎంతో గణ చరిత్ర ఉంది. డివిజన్ల విభజన కూడా అంతా గందరగోళంగా చేశారు. ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా కార్యాలయాలలో కూర్చొని మ్యాప్‌ల ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదు. ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు.

# రైతు భూ హక్కుల భద్రత కూటమి ప్రభుత్వానిదే బాధ్యత

**మీ భూమి మీ చేతుల్లో భద్రంగా ఉండాలనే ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ**

**కొత్తచెరువు మండలం ఎర్రబల్లి పంచాయతీలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో**

**ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి**



కొత్త చెరువు:08  రైతుల భూమికి పూర్తిహక్కులు  కల్పించి వాటికి భద్రత కల్పించేందుకే ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. కొత్తచెరువు మండలం ఎర్రబెల్లి పంచాయతీలోని పకీరప్ప పల్లి లో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వంలో  రెవిన్యూ రికార్డుల్లో జరిగిన తప్పిదాల వల్ల రైతులకు సంబంధించిన భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అంతేగాకుండా జగన్ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చి రైతులను మరింత ప్రమాదంలోకి తీసుకుపోయే విధంగా జీవో తీసుకొచ్చారన్నారు. ఎన్నికలకు ముందు ఈ జీవోను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే రెండవ సంతకం తోనే వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి రైతులకు సంబంధించిన అన్ని హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు పెన్షన్లు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపరీ పాలనను అందిస్తున్నారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లకు నెలకు 18.34 కోట్ల రూపాయలను 34 495 మంది లబ్ధిదారులకు ప్రతినెల మంజూరు చేస్తున్నామని ఏడాదికి 184 కోట్లు పెన్షన్ల రూపేనా డబ్బులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. మన పుట్టపర్తి నియోజకవర్గంలో 18 మాసాల్లోనే 25 కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు అంతేకాకుండా సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో 19 రహదారుల నిర్మాణానికి సుమారు రూ. 34 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అందుకు పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దాదాపు రూ.4 కోట్లు నిధులు మంజూరు చేశారని గుర్తు చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్యబా సత్య సాయిబాబా జయంతి ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి ఎంతోమంది ప్రముఖులు ,వీఐపీలు, వివిఐపీలు మన పుట్టపర్తి ప్రాంతానికి రావడం జరిగిందని దీంతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పామనీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా వెల్లడించారు. ప్రజల మద్దతుతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల ( చైల్డ్ పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేసిన కేసులో ఒక వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోషల్ మీడియాలలో జరిగే మానిటరింగ్ లో భాగంగా ఫేసుబుక్ లో  చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి, షేర్ చేసిన కేసులో జైల్డ్ పోర్నో కంటెంట్ ఆధారంగా నమోదు చేసిన కేసులో భాగంగా నిరంజన్ కుమార్ (40) నిందితుడిని ఖమ్మంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో గాని, ఇంటర్నెట్లలో గాని, సోషల్ మీడియాలో గాని ఎవరైనా చైల్డ్ పోర్నోగ్రఫీ  గురించి సెర్చ్ చేసినా,  చూసినా, షేర్ చేసినా,  చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐలు రంజిత్ కుమార్, విజయకుమార్, సైబర్ క్రైమ్  పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# వేములవాడలో ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.

## తీరనున్న భక్తుల, పట్టణ ప్రజల కష్టాలు, చెక్కపల్లి బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు బిటి రోడ్డు నిర్మాణం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం నుండి కోరుట్ల బస్టాండ్ వరకు సుమారు 600 మీటర్ల మేర నూతన బీటి రోడ్డు నిర్మాణ పనులు గురువారం రోజున ప్రారంభించడం జరిగింది. దీనితో వేములవాడ పట్టణ ప్రజలకు, సుదూర ప్రాంతాల నుండి వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు దుమ్ము దూళి నుండి విముక్తి కలుగనున్నది. గత నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ఇరువైపులా మట్టిని తొలగించి వదిలేశారు. దీనివల్ల ప్రతినిత్యం వాహనాలు వెళు న్నప్పుడు విపరీతమైన దుమ్ము ధూళి లేచి అటువైపుగా వెళ్లే పాదాచారులు, స్థానికంగా నివాసముండే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇట్టి రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారాలు చేసుకునేవారు, దుకాణదారులు దుమ్ము, దూళి వాళ్ళ తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, తమ ఆరోగ్యం చెడిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. వచ్చే నెలలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఈ రహదారి నుండి కోరుట్ల, మెట్పల్లి, ఆర్మూర్, భీమ్గల్, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, భైంసా, ఖానాపూర్ తదితర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు, వేములవాడ పట్టణ ప్రజలకు ఇబ్బందులు తొలగించడం కొరకు కాంట్రాక్టర్ గురువారం రోజున చెక్కపల్లి బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు పాత రోడ్డును తొలగించి కొత్త బీటీ రోడ్డు వేసే పనులను మొదలుపెట్టారు. ఆధునిక యంత్రాలతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ బీటీ రోడ్డు పనులు ఎట్టకేలకు మొదలు కావడంతో పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి బీటీ రోడ్డును నాణ్యతతో కూడిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

# జాతీయ కథల పోటీలో వేములవాడ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి ప్రతిభ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),21/12/2025** రోజున బాల చెలిమి పిల్లల వికాస పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన బాల చెలిమి జాతీయ కథల పోటీలు 2025 లో వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి ఎస్. అమిత్ సూర్య 9వ తరగతి విద్యార్థి రాసిన ఊహించని విజయం కథ ఎంపిక చేసి ముద్రించడం జరిగింది. ఈ విషయాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం ముద్రకోల రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సహకారంతో ఇలాంటి కథలు మరెన్నో రాసి శ్రీ చైతన్య విద్యాసంస్థకు పేరు తీసుకురావాలని ప్రశంసా పత్రం అందిస్తూ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి, డీన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు శంకరయ్య విద్యార్థిని అభినందించారు.

# వేములవాడ కోర్టులో మహిళా న్యాయవాదులకు ముగ్గుల పోటీలు.

## ముగ్గులు వేసిన మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది. క్రికెట్ ప్రాక్టీసింగ్ ప్రారంభం. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వేములవాడ న్యాయమూర్తులు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం ఆదేశానుసారం, న్యాయవాదుల సంఘం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ముగ్గుల పోటీలు, పురుష న్యాయవాదులకు క్రికెట్, చెస్, క్యారం తదితర పోటీలు ప్రారంభించడం జరిగింది. మొదటగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులు ముగ్గులు వేసి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కోర్టు ప్రక్కన గల క్రీడా మైదానంలో పురుష న్యాయవాదులకు క్రికెట్ ప్రాక్టీసింగ్ జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి, పాల్గొనగా ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళ న్యాయవాదుల పేర్లను న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించడం న్యాయమూర్తులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు కేజీబీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, విద్యాసాగర్ రావు, బొజ్జ మహేందర్, కనికరపు శ్రీనివాస్, నాని, బీమా మహేష్ బాబు, సుజాత, అన్నపూర్ణ, సరిత, అపర్ణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రికార్డ్ స్థాయిలో రక్తదానం

### ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జన్మదినం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డ్ స్థాయిలో రక్త సేకరణ జరిగింది.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం యువశక్తి ఫౌండేషన్ సమన్వయం ద్వారా 482 యూనిట్ల రక్తాన్ని స్వీకరించినట్టు అధికారులు పేర్కొన్నారు.గతంలోనూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి పుట్టినరోజు సందర్భంగానే రికార్డ్ స్థైల్ రక్త చేతన జరిగిందని మళ్లీ నేడు వనపర్తి నియోజకవర్గంలో అదే రికార్డు స్థాయిలో 482 జరగడం హర్షించదగ్గ విషయమని వారన్నారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలను వనపర్తి నియోజకవర్గం మొత్తంలో ఘనంగా నిర్వహించారుఎమ్మెల్యే మొదటగా ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో మండల నాయకులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన కుటుంబ సమేతంగా కేకునుకోసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు.

# తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక







**ఖమ్మం ప్రతినిధి జనవరి 08 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సర్వసభ సమావేశం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్. నాగుల్ మీరా రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించడం జరిగింది అనంతరం కమిటీలను నియమించారు ఇట్టి కమిటీ ని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ ట్రెసాజిల్లా అధ్యక్షులు తుంబురు సునీల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ ట్రేసా రాష్ట్ర కోశాధికారి బొగ్గవరపు వెంకటేశ్వరరావు ట్రెసా జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నేటి వీర వెంకట ప్రసాద్ , మహిళా విభాగం వసంత , టి జి పి ఓ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు ట్రెసా జిల్లా బాధ్యులు మలీద వెంకట్ , అజీజ్ లు పాల్గొన్నారు జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు మన్నే. గురుమూర్తిజిల్లా ప్రధాన కార్యదర్శి చిమట. వీరబాబు కోశాధికారి షేక్.జమాల్ వర్కింగ్ ప్రెసిడెంట్షేక్ అన్వర్ పాషా బానోతు రవికుమార్ మహిళా అధ్యక్షరాలు 1)మాటూరి మమత 2) తూమాటి శైలజ అసోసియేట్ అధ్యక్షులునెల్లూరి లవన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు1)కొండబాల. వెంకటేశ్వర్లు 2)ఆరెపుల రమేష్ 3) సింగిరెడ్డి దయాకర్ రెడ్డి 4) తేజవత్ కేసియా 5) చంద్రన్న గౌడ్ 6) మెంటం శ్రీను 7) మానుకొండ సంపత్ కుమార్ 8) ఆంగోతు ఉపేందర్ 9) వడ్డే బోయిన ఉపేందర్ సహాయ కార్యదర్శిలు: 1) తిరుమల శెట్టి శ్రీనివాస్ 2) గుడిపాటి బాలకృష్ణ 3) బానోతు వీరన్న 4) తురక వీరభద్రం 5) తురక కోటయ్య 6) దొబ్బల చంద్రశేఖర్ 7)జంగాల శ్రీనివాస్ 8) షేక్ పాషా మహిళా ఉపాధ్యక్షులు పడిగెల హైమావతి నేరేటి శారద బొబ్బ యశోద కుంజ రాదా మహిళ కార్యదర్శులు కేతమ్మ పెద్దల నాగవాణి దోమల అనిత బానోతు విజయలక్ష్మి వి.రంగజ్మిల్లా రమణ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ 1) మూడు శ్రీనివాస్ 2) మూర్తి నాగరాజు 3) కాక వెంకటేశ్వర్లు 4) బానోత్ నర్సింగ్ నాయక్ 5,) షేక్ నాగుల్ మీరా 6) షేక్ జానీ 7) కొండబోయిన తిరుమల్ రావు 8) సిలువేరు నరేష్ కల్చరల్ సెక్రటరీస్1)రెంటాల బిక్షం 2)పగిడి కత్తిలా వీరబాబు 3)సూర్యదేవర సుధాకర్ స్పోర్ట్స్ సెక్రటరీస్1(మోదుగు వీరబాబు 2(ఆవుల నాగార్జున రెడ్డి 3)కె.భూపతి రావు మహిళా విభాగం మహిళా అధ్యక్షురాలుజిల్లా కార్యవర్గ సభ్యులుపోతన బోయిన నరసింహారావు పాలపాటి శ్రీను ు. పద్మ జీ. శారద రమాదేవి షేక్ మస్తాన్ ఇస్తారి భూక్య విజయలక్ష్మి ఎం చంద్రకళ శ్రీదేవి ఈకార్యక్రమంలో నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాదాన్యం

## రవాణా మంత్రుల వార్షిక సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

న్యూ డిల్లీ జనవరి 8 ;తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నట్లు.. మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. న్యూఢిల్లీలో గురువారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రుల వార్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈవీ పాలసీ తీసుకొచ్చిన కొత్తలో తెలంగాణలో కేవలం 4,376 ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేవని.. కానీ 2025 ఏడాదిలో ఆ సంఖ్య 2,58,325కు పెరిగినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణలో 2024లో కొత్త స్క్రాప్ పాలసీని ప్రకటించాం. పాత వాహనాలను స్క్రాప్ చేస్తే.. ట్యాక్స్ తగ్గింపు, పెనాల్టీ రద్దు వంటి ప్రోత్సాహకాలను ప్రకటించాం. అలాగే.. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వం వాహనాలను కచ్చితంగా స్క్రాప్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ విధించి.. స్క్రాప్ చేయడానికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను మరింత కఠినతరం చేశాం. ఈ ప్రక్రియలో భాగంగానే 37 ఆటోమేటెట్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. వీటి ద్వారా ఫిట్‌నెస్ లేని వాహనాలను నిలిపివేస్తున్నాం. రోడ్ సేఫ్టీని పెంచి.. కాలుష్యాన్ని తగ్గిస్తున్నా మన్నారు.. డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసే విధానాన్ని కూడా మరింత మరింత కఠినతరం చేస్తున్నాం. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. మాన్యువల్ సిస్టమ్‌ను తగ్గించి.. కెమెరాలు, సెన్సార్లు, ఏఐ ద్వారా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. అలాగే.. ప్రజల భద్రత దృష్ట్యా.. వెహికిల్ లొకేషన్ ట్రాకింగ్ పరికరాలను ప్రజా రవాణా వాహనాలకు అమర్చి.. వాటిని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి.. మానిటర్ చేస్తున్నాం. డ్రైవింగ్ లెసెన్స్‌లకు సంబంధించి.. సారథి-ఎన్ఐసీ అప్లికేషన్‌ను అమలు చేస్తున్నాం. వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి.. వాహన్-ఎన్ఐసీ అప్లికేషన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తాం. అలాగే.. ఎలక్ట్రిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ విధానాలను అమలు చేస్తున్నాం. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో వర్ల్డ్ క్లాస్ ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ, మరో 2 ఐడీటీఆర్ సెంటర్ల ఏర్పాటు, ట్రక్ టర్మినల్, పార్కింగ్ యార్డుల అభివృద్ధి, హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్టాండ్ల నిర్మాణం, పాస్‌పోర్ట్ ఆఫీసుల తరహాలో.. ఆర్టీఓ కార్యాలయాలను ఆధునీకీకరణ చేస్తాం. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు.. ఉన్నతాధికారులు వికాస్ రాజ్, కే.ఇలంబర్తి పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా ప్రభల తీర్థాలు

అమరావతి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి గురువారం మీడియాతో మాట్లాడారు.మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కోనసీమ జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు పొందిన కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలని అన్నారు.కేబినెట్ నిర్ణయంతో సంప్రదాయాల సంరక్షణ, సాంస్కృతిక పర్యాటక అభివృద్ధి, ప్రాంతీయ సమానత్వం సాధ్యమవుతాయి. కోనసీమ సంస్కృతికి, తెలుగువారి సంప్రదాయానికి ఈరోజు ఒక చారిత్రాత్మకమైన రోజు. ఈ నిర్ణయంతో కోనసీమ అధ్యాత్మిక పర్యాటకానికి గమ్యస్థానంగా మారుతుందని భావిస్తున్నాం. కనుమ రోజున జరుపబడే 400 సంవత్సరాల ప్రాచీన సంప్రదాయ పండుగ ఇదని అన్నారు. ప్రభల ఊరేగింపు, కౌశికా నది దాటే ఆచారం ఈ పండుగను రాష్ట్రానికి చెందిన విలువైన సాంస్కృతిక వారసత్వంగా నిలబెడుతున్నాయన్నారు.ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు, కేంద్ర పర్యాటక శాఖ గుర్తింపు ఇందుకు నిదర్శనం. రాష్ట్ర పండుగ హోదాతో ప్రభల తీర్థం భవిష్యత్ తరాల కోసం మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నిరుద్యోగుల అరెస్ట్ అప్రజాస్వామికం కవిత

చిక్కడపల్లిలో నిరసన తెలుపుతున్న నిరుద్యోగుల అరెస్టును జాగృతి అధ్యక్షురాలు కవిత ఖండించారు. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం దుర్మార్గం. కాంగ్రెస్ ను గెలిపిస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులను నమ్మించి వంచించిందని అన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా కొత్తగా 20 వేలకు మించి ఉద్యోగాలు ఇవ్వలేదు.. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి.. దానికి అనుగుణంగా నోటిఫికేషన్లు ఇవ్వాలి.. అరెస్ట్ చేసిన నిరుద్యోగులను వెంటనే విడుదల చేయాలని అన్నారు.

# ప్రజా సమస్యలను తెలుసు కుంటున్న బి.ఆర్.ఎస్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 జనవరి 2026**మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో – ప్రజల కోసం తలపెట్టిన కార్యక్రమంలో భాగముగా భారత రాష్ట్ర సమితి నాయకులకు బుధవారం రోజు రాత్రి వరకూ కిబ్రా ఎంక్లైవ్, హ్యాపీ ం కాలనీ పరిసర ప్రాంత ప్రజలు వెల్లిబుచ్చిన విషయాలు: మురుగు నీటి పారుదల పైపులు, త్రాగు నీళ్ల పైపు లైన్లు వగైరా ప్రజా అవసరాలు తీర్చే పనులు మొత్తంగా ప్రభుత్వ ఖర్చుతో చేయ వలసి ఉండగా కొొంతమంది స్థానిక నాయకులు అధికారులకు తెలిసో తెలియకో డబ్బులు వసూలు చేస్తుండడం, డబ్బులు ఇవ్వని వారిని వేదించడం జరిగిన దరిమిలా అల్జాపూర్ రోడ్ లో డాలర్ హిల్స్ కిబ్రా కాలనీ వైపు ఉండే నివసితులకు మంచి నీటి సరఫరా లైను మురుగు నీటి సరఫరా లైన్లు వేయని కారణంగా వీటి కోసం తరచూ రోడ్డు తవ్వి అవతల పక్క నుండి కనెక్షన్ తీసుకోవలసి వస్తుంది. కిబ్రా కాలనీ కమాన్ మరియు పాషా కాలనీ క్రాస్ వద్ద నాణ్యత పాటించని డ్రైనేజీ లైన్ నిర్మాణం చేసిన కారణంగా ఆ ప్రాంతంలో రోడ్డు గుంతలు పడడం మరియు స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా ఈ ప్రాంతంలో తరచూ ఆక్సిడెంట్స్ జరుగు తున్నాయని స్థానికులు వాపోయారు. అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు గురించి గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చెవిటి వాడి ముందు శంఖం ఊది నట్లుగా ఉంది. పగలు మొత్తంగా కాయా కష్టం చేసి అలసి పోయి నిద్రావస్తలో ఉన్న అర్ధ రాత్రి సమయాన త్రాగు నీరు సరఫరా అవుతున్న దరిమిలా అవస్థల పాలు అవుతున్నామని, రాత్రి సరఫరాకు బదులు ఉదయం పెందరలే వదిలితే బాగుంటుందనీ అభిప్రాయపడ్డారు. ప్రజలు కట్టిన టాక్స్ తో ప్రజా పనులు నిర్వహించాల్సి ఉండంగా ప్రజా పనుల కోసం నాయకులమని చెప్పుకునేవారు ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసే విధానాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, షేక్ ఆరిఫ్, సుమనళిని, బిందు, కృపాకర్, ఆశ్ఫాక్ అలీ, బాలాజీ, రఫీక్ తది తరులందరం ముక్త కంఠంతో ఖండిస్తున్నాం.

# నేడు జిల్లా పెన్షనర్ల సమస్యలపై సదస్సు




**ఖమ్మం ప్రతినిధి జనవరి 08 (ప్రజాబలం)** ఖమ్మం జాతీయ పెన్షనర్స్ డే ను పురస్కరించుకుని నగరంలోని స్వర్ణభారతి కళ్యాణమండపంలో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడంపై గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులు ఉద్యోగ కాలంలో దాచుకున్న డబ్బులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు ఇప్పటికీ అందక తీవ్ర మానసిక వేదనకు గురవు తున్నారని తెలిపారు కొందరు పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఆందోళనలు, వినతిపత్రాలు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలం వేచి ఉండాలని మాత్రమే సూచిస్తోందని అన్నారు ఈ పరిస్థితుల్లో పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడమే ఈ సదస్సు లక్ష్యమని తాళ్లూరి వేణు తెలిపారు.




పెన్షన్ల బకాయిలు, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలన్న డిమాండ్లు ఈ సదస్సులో ప్రధానంగా ప్రస్తావించనున్నట్లు చెప్పారు ఈ సదస్సులో జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా ట్రెజరీ అధికారి వై. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జై, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం. నరేందర్, డాక్టర్ ఎం. నారాయణమూర్తి, ఖమ్మం ఎస్టీఓ మోదుగు వేలాద్రి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొననున్నారు. జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు విజ్ఞప్తి చేశారు

# మృతురాలు కుటుంబానికి బి ఆర్ ఎస్,పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 8(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్,గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్ల ముసలి అశోక్ నానమ్మ గొల్ల ముసలి మాన్యమ్మ ఆకస్మికంగా మరణించడం జరిగింది,ఇట్టి విషయం పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్,పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మాజీ ఉపసర్పంచ్ మొయిజ్ మాజీ ఎంపీటీసీ రవి మండల మైనారిటీ అధ్యక్షులు షఫీ,వార్డు మెంబర్ పెద్దోళ్ల లక్ష్మయ్య బి ఆర్ ఎస్పార్టీ నాయకులు సునీల్, వికాస్ ,బాలేష్ ,రమేష్ ,గోపాల్, నారాయణ ,మొయిజ్, శ్రీను ,నాగేష్ ,తదితరులు మృతురాలు

కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు

# కులాలు, వర్గాల కతీతంగా మత్స్యశాఖ సహకార సంఘం అభివృద్ధి చెందాలి

## నూతన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్ దనియాకుల హనుమంతరావు

**ఇల్లందు ప్రతినిధి జనవరి 08 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం రాజకీయాలు కులాలు వర్గాలకతీతంగా గిరిజనులు గిరిజనేతరులు ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఆర్థికంగా బలోపేతం కావాలని మాజీ జెడ్పిటిసి, మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొండాయిగూడెం మత్స్య శాఖ సహకార సంఘంలో నూతనంగా గిరిజనులు సభ్యత్వం తీసుకున్నారు. ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. తదనంతరం మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు తో పాటు పాల్గొన్న



మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్యశాఖ సంఘంలో 207మంది గిరిజనులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని, వారంతా ఐటిడిఏ, మత్స్య శాఖ ద్వారా చేపలు పట్టడం వల విసరడం మార్కెటింగ్ చేయడం లాంటి వాటిని నేర్చుకోవడం జరిగిందని, అదేవిధంగా ప్రతి సంవత్సరం చెరువులలో చేప పిల్లల పోసి పెంచుకోవాలని, దీనికోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం





కూడా అనేక రాయితీలు, భీమా సౌకర్యం, కల్పించిందని, కులాలు తెగలు, బేధాభిప్రాయాలు లేకుండా సంఘం సభ్యులంతా ఒక కుటుంబం లాగా ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీను, సంఘం ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావు, డైరెక్టర్లు అయితనబోయిన వీరభద్రం, తురక బిక్షం, చల్ల పెద్ద నాగయ్య, చల్ల నరసింహారావు బండి బేగయ్య, చల్ల మల్లయ్య బానోతు లక్ష్మ, ధరావత్ లాలు అయితనబోయిన విటల్ రావు, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు అయితనబోయిన నాగేశ్వరరావు ధర్మ సోత్ కిషన్, ధర్మ సోత్ నాగేశ్వరరావు, భానోత్ వీరన్న బానోతు కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# భార్య పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## విలేకరుల సమావేశంలో షేక్ కరీమున్నీసా




**ఖమ్మం ప్రతినిధి జనవరి 08 (ప్రజాబలం)** ఖమ్మం వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మొదటి భార్య పిల్లలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ రోడ్డుపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాస్ నగర్ కు చెందిన షేక్ కరిమున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. షేక్ ఇబ్రహీంతో తనకు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని, తనకు పెళ్లీడుకొచ్చిన కొడుకు కూతురు ఉన్నారని, తన భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మరోచోట కాపురం పెట్టారని, తమను తమ పిల్లలను పట్టించుకోవడంలేదని ఆవేదన వెల్లుబుచ్చారు, తమకు పెళ్లయిన నాటి నుంచి శ్రీనివాస్ నగర్ లోనే ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నామని , తాము నివాసం ఉంటున్న గృహానికి కొంతమంది వ్యక్తులు వచ్చి బలవంతంగా తమ సామాన్లను రోడ్డుపై వేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన భర్తకు వారసత్వంగా చెందిన ఇంట్లో 30 ఏళ్లగా ఇదే ఇంట్లో నివాసం ఉంటున్నామని, తన భర్త వేరే మహిళతో కాపురం ఉంటున్న తరుణంలో తాము ఎక్కడ ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. సిటిజన్ యాక్ట్ లో తన మామ ఫిర్యాదు చేసి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, తమ్ము నివాసం ఉంటున్న ఇంటిని తమ పిల్లలకు చెందకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని కన్నీటి పర్యాంతం అయ్యారు. నన్ను నా పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులను వేడుకున్నారు

# విద్యార్థి జన సమితిలో భారీగా చేరికలు



**ప్రజాబలం ప్రతినిధి** ఉస్మానియా యూనివర్సిటీ జనవరి 8:ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలల విద్యార్థులు భారీగా విద్యార్థి జన సమితిలో చేరారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంసమక్షంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓయూ లా కాలేజీ విద్యార్థి చెరుకు శివ నాయకత్వంలో టీజేఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ః:డబ్బు లేని రాజకీయాలు చేయడానికి విద్యార్థులు, యువత ముందుకు రావాలి. దీనికి సరైన వేదిక టీజేఎస్ పార్టీ. టీజేఎస్ పార్టీ గత ఏడేళ్లుగా ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తుంది. విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తుంది:: అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# టేక్మాల్ గ్రామం లో నలుగువో రోజు కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 08 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ గ్రామం మొత్తం క్లన్ అండ్ గ్రీన్ గ కొనసాగుతుంది, గొల్లగూడం, నుండి మొదలుకొని కింది గల్లీ నుండి మార్కెట్ రోడ్ వరకు కొనసాగుతుంది దోమలు వాసన రాకముందే మును ముశీదే కార్యక్రమం చేపట్టటం గ్రామ సర్పంచ్ ఆలోచన కు ధన్యవాదములు చాలా మంచిపనులు చేపిస్తున్నందుకు మరియు వచ్చే పండగ సంక్రాంత్రి వస్తుంది కాబట్టి వారం ముందునుండే పనులు చేపట్టి ఊరును శుభ్రం చేయడం జరుగుతుంది, టేక్మాల్ మేజర్ గ్రామ సర్పంచ్ గ గ్రామానికి సేవచేయటం నాకు మంచి అవకాశం ఆ దేవుడు ఇన్ని యేండ్ల తరువాత నాకు ఇచ్చినందుకు గర్వపడుతున్నాను,అని సర్పంచ్ సంతోషం, ను మేము కూడా సర్పంచ్ పనుల్లో మేము సైతం అని సర్పంచ్ కి తోడుగా ఉంటూ టేక్మాల్ గ్రామాన్ని అన్ని రకాలుగా అన్ని విధాలుగా ఏ ఇబ్బందులు లేకుంట చూడలే నా ఉద్దేశం అని ఇది నా ఒక్కనిది కాదు మీ అందరిదీ మన అందరిదీ అందరం కలిసి ఈ కార్యక్రమం లో పాల్గొని ప్రజలకు సహాయం చేద్దాం అని బయలుదేరి ఈరోజుకు నాలుగు రోజులు అవుతుంది, ఈ కార్యక్రమం ఊరు మొత్తం క్లీన్ అయ్యే వరకు కొనసాగుతుంది,నా టేక్మాల్ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు, ధన్యవాదాలు తెలుపుతున్నానని సర్పంచి అన్నారు.....



# మృతుడి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 8(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన సునేగారి గఫార్ బుధవారం రాత్రి మృతి చెందాడు.. అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి,గఫార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, గఫార్ అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపించారు.. గురువారం స్థానిక మాజీ సర్పంచ్ మనీల సురేశ్ కుమార్ యాదవ్ గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.. కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, కిషన్ రెడ్డి, సంజీవ్ యాదవ్, సంగయ్య, ఆంజనేయులు యాదవ్, శేఖర్, కృష్ణ, శివయ్య, మొగులయ్య, మన్నాన్, సోఫి, కేసారం సంజీవ్, హైమద్, అశోక్, జనార్దన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు..

# పట్లూర్ లో పరిసరాలు పరిశుభ్రం చేయిస్తున్న ,గ్రామ సర్పంచ్ పరుశురాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 8 (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రం చేయిస్తున్న గ్రామ సర్పంచ్ పరుశురాం, చెత్త చెదారంతో నిండి ఉన్న మోరీలు కాలువలు శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు పరిసరాలు పరిశుభ్రత చాలా ప్రాముఖ్యమని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిసరాలు పరిశు భ్రంగా ఉండాలని గ్రామ సర్పంచ్ పరుశురాం , ఉప సర్పంచ్ అఖిల్,తెలిపారు



## మంత్రుల మెప్పు కోసం పని చేయకండి అధికారులకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచన

హైదరాబాద్ రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు 16 మంది అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా ఆరు నెలల పాటు ఘోరంగా అవమానించాడని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.చంద్రబాబు ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను జైలుకు పంపాడు.. అదే దారిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని అన్నారు.అధికారులకు ఒకప్పటి సహచరుడిగా చెప్తున్నా.. చట్టాన్ని గౌరవించండి. రేవంత్ రెడ్డి మెప్పు కోసమే, ఆయన సహచరుల మెప్పు కోసమే మీ సహచరుడు ప్రభాకర్ రావును, ఆయన కుటుంబసభ్యులను ఇబ్బందులు పెట్టకండి. ప్రభాకర్ రావు కుటుంబసభ్యులను తెచ్చి పోలీస్ స్టేషన్లలో గంటలు గంటలు కూర్చోబెట్టి విచారిస్తే వాళ్లకేం తెలుస్తుందని ప్రశ్నించారు. గతంలో పంజాబ్ రాష్ట్రంలో ఐపీఎస్ అధికారులను టెర్రరిస్టులు అని ముద్ర వేసి ఇబ్బందులు పెడితే, వాళ్ళు అవమానం తట్టుకోలేక రైలు కింద పడి చనిపోయారు.. ఆ పరిస్థితులు తెలంగాణలో తీసుకురావొద్దని అన్నారు.

# మల్లికార్జునగిరి, సర్పంచ్ భాగ్య అశోక్, ను సన్మానించిన నర్సాపూర్,మాజీ సర్పంచ్ పవన్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 8 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జునగిరి సర్పంచ్ భాగ్య అశోక్,ను సన్మానించిన నర్సాపూర్ మాజీ సర్పంచ్ పవన్ మల్లికార్జునగిరి ప్రజలు చాలా మంచివారు ఆ గ్రామానికి సేవ చేసే అదృష్టం ప్రజలు నీకు ఇచ్చారు గ్రామాన్ని అన్ని రంగాల్లో విద్య వైద్య ఆరోగ్యపరంగా పరిసరాలు శుభ్రతలో ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు గ్రామాన్ని కి అందించి ఆదర్శ గ్రామంగా చేయాలని మాజీ సర్పంచ్ పవన్ తన స్నేహితునికి తెలిపీ శాలువాతో సన్మానం చేసి సంతోషం వ్యక్తపరిచినట్టు తెలిపారు

# 10వ తరగతి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా జనవరి 08 :** 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని,100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని,విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని,ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని,తెలుగు,ఇంగ్లీష్ భాషలలో పట్టు





సాధించేలా చదవడం, మాట్లాడటం,రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని,విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని  టల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత,భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు,సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు.జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు.ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్, సత్యనారాయణమూర్తి,నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి,పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 08 :** ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టుమార్టం గది నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని అవుట్ పేషంట్,ల్యాబ్,వార్డులు, పరిసరాలు,రిజిస్టర్లను పరిశీలించారు.ఓ.పి.లో నమోదు అవుతున్న అనారోగ్య సమస్యల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరిస్తూ సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణం దృష్ట్యా అధికంగా వచ్చే జలుబు,జ్వర పీడితులకు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోధి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ముఖ్యఅతిథిగా మమత హాస్పిటల్ డాక్టర్ ధూళిపాళ్ళ సునీత

పిడుగురాళ్ల,  సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రీ సంక్రాంతి సెలెబ్రేషన్స్ సందర్భంగా గురువారం పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో రంగోలి (ముగ్గుల) పోటీలు మరియు గాలిపటాల తయారీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పిడుగురాళ్ల పట్టణంలోని మమత హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యురాలు ధూళిపాళ్ళ సునీత ముఖ్య అతిథిగా మరియు ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేత గా విచ్చేశారు. ఈ వేడుకలో అనేక మంది తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ముగ్గుల పోటీలలో పిల్లలు రంగురంగుల ముగ్గులతో సంప్రదాయ వైభవాన్ని చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండో, మూడో బహుమతులతో పాటు ఐదు కన్సోలేషన్ ప్రైజ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎన్. భాస్కర్ రెడ్డి, కరస్పాండెంట్ ఎన్. సునీత రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగల ద్వారా పిల్లలకు మన సంస్కృతి, విలువలను పరిచయం చేయడం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయి అని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పిల్లల జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని అన్నారు. ప్రీ సంక్రాంతి సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఎంతో విజయవంతంగా జరిగాయి అని తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సునీత మాట్లాడుతూ,బోధి పాఠశాలలో ప్రీ సంక్రాంతి సెలెబ్రేషన్స్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు చాలా అభినందనీయం అని అన్నారు. ఇలాంటి పోటీలు పిల్లల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతలే అని అన్నారు. అలాగే ఈ అవకాశం కల్పించిన పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ కి, ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 08 :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ మున్సిపాలిటీ 17వ వార్డుమాజీ కౌన్సిలర్ పూదరి సునీత-ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలకు బహుమతులను మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్సాగర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ..ముగ్గుల పోటీలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ పూదరి సునీత-ప్రభాకర్ కు మరియు పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు.ముందుగా మంచిర్యాల జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు.ముగ్గుల పోటీలు పాల్గొన్న మహిళలు చాలా అందంగా రకరకాల ముగ్గులు వేసుకున్నారని అవి ఎంతగా నాకట్టుకున్నాయని అన్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే మహిళలందరికీ ముగ్గుల పోటులే ఉంటాయని నేపథ్యంలో వారు మరిన్ని రకరకాల రంగవల్లికలు వేయడానికి సిద్ధంగా ఉండడం సహజమన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనానికి చార్జీలను పెంచాలి.

## జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎస్. సంజన.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున ఎస్ఎఫ్ఐ వేములవాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బాలికల కన్వీనర్ సంజన మాట్లాడుతూ విద్యార్థులకు పెరిగిన ధరల కు అనుగుణంగా మధ్యాహ్న భోజన చార్జీలను పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న కానీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎందుకు నిధులు పెంచడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటారు కావున వారికి పౌష్టిక ఆహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని ఆమె కోరారు. పాఠశాలలలో స్కావెంజర్లు రెగ్యులర్గా వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కదారి శివ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి జాతర ఈనెల 17, 18 తేదీలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో జాతర గోడ పోస్టర్ను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగయ్య పల్లి గ్రామస్తులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జాతర విశేషాలను వివరించడం జరిగింది. దుబ్బ రాజన్న స్వామి ఆశీస్సులతో జాతర విజయవంతంగా జరగాలని మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే దుబ్బ రాజన్న స్వామి జాతర ఈ ప్రాంత ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రత్యేకగా నిలుస్తుంది అని గ్రామస్తులు తెలిపారు. ఇట్టి జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈనెల 17, 18 తేదీలలో జరగనున్న దుబ్బ రాజన్న స్వామి జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ కృప పొందాలని గ్రామస్తులు ప్రజలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పూజారి మాసం మల్లేశం, రోడ్డి శేఖర్, బండి రజనీకాంత్, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్.

**6 వారాల ప్రత్యేక రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం.**

**వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం.**

**మహిళ రక్షణ, పిల్లల సంరక్షణ అనే విషయంపై మర్రిపల్లి కస్తూరిబా బాలికల విద్యాలయంలో అవగాహన.**

**గ్రామ గ్రామాన సైబర్ పోస్టర్ తో ప్రదర్శన, పోస్టర్ల అంటివేత కార్యక్రమం.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సైబర్ కా ఫుల్ స్టాప్ లో భాగంగా ఆరవ వారం మహిళా రక్షణ, పిల్లల సంరక్షణ అనే థీమ్ మీద అవగాహన కల్పించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ కి ఒక సైబర్ వారియర్ కానిస్టేబుళ్లు నియమించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని వేములవాడ రూరల్ నుండి కానిస్టేబుల్ రాజశేఖర్ ఈ సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారని ముఖ్యంగా ఓటిపి, ఫ్రాడ్ డిజిటల్ అరెస్ట్, ఏపీకే ఫైల్ స్కాం, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ షాపింగ్ స్కాం, మహిళ రక్షణకు సంబంధించిన డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లియింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, సంబంధించిన నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు/ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్లకు స్పందించకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురి అయిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలని, లేదా డబ్ల్యు, డబ్ల్యూ, డబ్ల్యూ, సైబర్ క్రైమ్ గౌట్ ఇన్





వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి గ్రామ సర్పంచ్ లాస్య ప్రణీత, స్కూల్ ఇన్చార్జి నవ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించేందుకే సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీ

## తహసీల్దార్ దిలీప్ కుమార్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 8 :** యువత క్రీడల్లో రాణించే ఆరోగ్య సమాజం కోసమే సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీ లక్ష్యమని అని తహసీల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. గురువారం జడ్పీ ఉన్నత బాలికల పాఠశాల నుంచి ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించి,క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన,క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించడమే ప్రధాన ఉద్దేశ్యంగా పని చేస్తామని తెలిపారు.సీఎం కప్-2026 పోటీలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి,వారికి తగిన ప్రోత్సాహకాలు,శిక్షణ అవకాశాలు కల్పించబడతాయన్నారు.ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో,28 నుంచి 31 వ వరకు మండల స్థాయి,ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో,ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. యువతకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు,రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయి పోటీలకుమార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు,స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు,క్రీడా సంఘాలు, యువత అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రథసప్తమి ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష

## జనవరి 24 నుండి 26 వరకు ూూఆ టోకెన్లు రద్దు

తిరుమల జనవరి 25న తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణలతో కలిసి రథ సప్తమి రోజున భద్రత, భక్తుల రద్దీ నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనాలను అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతం చేశారని, అధికారులందరూ అదే స్ఫూర్తితో రథ సప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. టీటీడీ అధికారులు,

విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా భక్తుల రద్దీని అంచనా వేసుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అదనపు ఈవో సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ , అత్యవసర టీమ్స్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.సమగ్ర బందోబస్తు పై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఘాట్ రోడ్డు వాహనాల కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను తరలించేలించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.ఇంజినీరింగ్, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, శ్రీవారి సేవకులు, వైద్య బృందాలు, ఎల్ ఈ డీ స్క్రీన్లు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కళా బృందాలు, ఎస్వీబీసీ మరియు సోషియల్ మీడియాలో ప్రచారం ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సమావేశంలో టీటీడీ ఉన్నతాధికారులు, విజిలెన్స్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అరని మంటలు

అంబేద్కర్ కోనసీమ ఐ. పోలవరం మండలం ఇరుసుమండ వద్ద ఓఎన్జీసీ చమురు బావిలో సంభవించిన 'బ్లోఅవుట్' ఘటన స్థానిక ప్రజలను ఇంకా భయాందోళనకు గురిచేస్తూనే ఉంది. ఈ నెల 5న ప్రారంభమైన ఈ అగ్ని ప్రమాదం నాలుగో రోజు కూడా అదుపులోకి రాలేదు. బావి నుండి అగ్నికీలలు ఎగసి పడుతూనే ఉన్నాయి.అయితే, ప్రారంభంలో ఉన్న మంటల ఉధృతి ప్రస్తుతం కొంత మేర తగ్గడం ఊరట కలిగించే అంశం. రంగంలోకి దిగిన ఓఎన్జీసీ నిపుణు లు, అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి కేవలం 10 మీటర్ల దూరం వరకు వెళ్లి నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపిం చకుండా ఉండేందుకు యం త్రాల ద్వారా నిరంతరం నీటిని జిమ్ముతున్నారు. దీంతో మంటల తీవ్రత తగ్గింది, కానీ పూర్తిగా ఆరలేదు.

# బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా తెలియచేయటం ఏమనగా నేను తౌట నవీన్ కుమార్, తండ్రి తౌట రాజు,వృత్తి ప్రైవేట్ ఉద్యోగి,నేను జులై 29- 2025 సంవత్సరంలో పట్లోల వెంకట్ రెడ్డి, తండ్రి పట్లోల అనంత్ రెడ్డి, వద్ద నుండి, ఎడ్ల బజార్,గ్రామం,మండలం సదాశివపేట,సంగారెడ్డి జిల్లా,తెలంగాణలో ఉన్న ఇంటి నం (3- 4- 73).147.5 గజాలు ఇల్లు కొనటం జరిగింది,నా యొక్క ఇంటికి సంబంధించిన పాత లింక్ డాక్యుమెంట్స్ 2025 నవంబర్ నెలలో ఇల్లు సర్దుబాటులో డాక్యుమెంట్ నంబర్ (1089/1990) ముంద్ర కళావతి, భర్త సత్యనారాయడాక్యుమెంట్ నంబర్ (188/1994) మల్లగిరి సునీత, భర్త విద్యాసాగర్ రెడ్డి గల లింక్ డాక్యుమెంట్స్ కనపడకుండా పోయాయి,అని తెలియచేయుచున్నాను.

**ఇట్లు.**

తౌట నవీన్ కుమార్,
తండ్రి తౌట రాజు
చిరునామా.
ఇంటి నం 3-4-58,తిలక్ రోడ్
గ్రామం,మండలం సదాశివపేట,
సంగారెడ్డి జిల్లా,
తెలంగాణ 502291ఫోన్:9550715557

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com